సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com /leaderramanamurthy/
www.twitter.com /leaderramanamurthy/

ఆదివారం ● 25 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 237 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

మా ఉద్యోగం మాకివ్వండి



విశాఖ కంటైనర్ టెర్మినల్‌లో శ్రీనివాసట్రాన్స్‌పోర్టులో తొలగించిన కార్మికులను తిరిగి ఉద్యోగాల్లో తీసుకోవాలంటూ శనివారం సరస్వతి పార్కు నుండి జీవిఎంసీ గాంధీ పార్కు వరుకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు.

3లో





ఎడబాటు ఏం బాబూ..?

- రాజకీయ అంశాలే కారణమా..?
- ఎన్‌డీఏ నుంచి తప్పుకుంది అభివృద్ధి కోసం కాదు
- అబద్ధాలు, నిరాధార వ్యాఖ్యలు సరికాదు
- విభజన సమయంలో ఏపీకి అండగా నిలిచింది బీజేపీయే
- రాష్ట్రాభివృద్ధికి కేంద్రం కట్టుబడే వుంది
- చంద్రబాబుకు అమిత్‌షా లేఖాస్త్రం

దిల్లీ : తెలుగుదేశం పార్టీ ఎన్‌డీఏతో తెగ తెంపులు చేసుకోవడానికి కేవలం రాజకీయపరమైన కారణాలే తప్పా, అభివృద్ధి అంశాలేమీ కనిపించడం లేదని భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షులు అమిత్ షా అభిప్రాయపడ్డారు. ఎన్‌డీఏ నుంచి బయటకు వచ్చిన సందర్భంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు అమిత్‌షాకు లేఖ వ్రాసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో శని వారం అమిత్‌షా చంద్రబాబుకు జవాబు లేఖ వ్రాసారు. ఈ సందర్భంగా చంద్రబాబు వైఖరిని ఆయన తూర్పు ఆరబెట్టారు. టీడీపీ నిర్ణయం ఎంతో ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. తెలుగుదేశం ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నట్లు తాను భావిస్తున్నట్టు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడుకు అభివృద్ధి కంటే రాజకీయ పరమైన అంశాలే కారణంగా తెలుస్తోందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఆంధ్రప్రదేశ్ పక్షాన తొలినుంచి భారతీయ జనతాపార్టీ చిత్తశుద్ధితో పనిచే స్తోంద న్నారు. గత యూపీఏ సర్కార్ హయాంలో నాటి ప్రభుత్వం ఏకపక్షాన రాష్ట్రాన్ని విభజించి, ఏపీకి అన్యాయం చేస్తున్న సమ యంలో పార్లమెంట్ సాక్షిగా ఏపీ తరుపున గట్టిగా డిమాండ్ వినిపించింది బీజేపీయే నన్న విషయం గుర్తుపెట్టుకో వాలన్నారు. అప్పట్లో తెలుగు దేశం పార్టీకి అటు లోక్‌సభలోగానీ, ఇటు రాజ్యసభలోగానీ తగిన ప్రాతి నిధ్యం లేని విషయాన్ని అమిత్‌షా గుర్తు చేశారు. పార్లమెంట్‌లో నాడు బీజేపీయే అజెండా తయారుచేసిందని గుర్తుచేశారు. నాటి సభలో ఏపీ తరఫున వాదనలు వినిపించా మన్నారు. ఏపీకి సంబంధించి ఏ చిన్న విషయంలోనూ వెనకడుగు వేయ లేదని వివరించారు. గత సార్వతిక ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీలన్నీ ఏపీకి

మిగతా 2లో ▶



చంద్రబాబు దిగిపోతే హోదా వస్తుంది ●ఎమ్మెల్సీ సోము వీర్రాజు

కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చేం దుకు సిద్దంగానే వుందని, అయితే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు వున్నంతవరకు హోదా సాధ్యం కాదని బీజేపీ సీనియర్ నాయకులు, శాసనసమండలి సభ్యులు సోము వీర్రాజు వ్యాఖ్యలు చేశారు. విజయవాడలో ఆయన విలేకర్లతో శనివారం మాట్లాడుతూ మట్టి నుంచి ఇసుకదాకా, పోలవరం నుంచి పట్టిసీమ దాకా లక్షల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని, ఆఖరికి బడిపిల్లల టాయిలెట్ల కోసం ఇచ్చిన నిధులను కూడా చంద్రబాబు, ఆయన పార్టీ నేతలు మింగేశారని ఘాటుగా విమర్శించారు. పట్టిసీమలో తీవ్రంగా అవినీతికి పాల్పడ్డా రన్నారు. ఒక ట్రాక్టర్ మట్టి తీయడానికి 4 లక్షల తినేసారన్నారు. పట్టిసీమ రూ. 1125 కోట్ల నుంచి రూ.1667 కోట్లకు వెళ్ళిందన్నారు. 24 పంపులు వేసి

మిగతా 2లో ▶

సుప్రీం తీర్పుపై కేంద్రం తర్జనభర్జన

దిల్లీ : ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టంలోని నిబంధనలను సడలిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేయడంపై కేంద్రం తీవ్ర తర్జనభర్జన పడుతుంది. దళిత సంఘాలు, విపక్షాలు నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో వేర్వేరు శాఖలతో సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర సామాజిక న్యాయశాఖ తీర్పును పునస్సమీక్షించాలని కోరేందుకు అనుకూలమని సంకే తాలు ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద తక్షణ అరెస్టుల నుంచి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యో గులకు రక్షణ కల్పిస్తూ ఈనెల 20న సుప్రీంకోర్టు నిబంధనలను సడలించింది. ఈ తీర్పు ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని నీరుగార్చేలా ఉందన్న వ్యాఖ్యల నడుమ భాజపా అధ్యక్షుడు అమిత్‌షా, కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్‌ప్రసాద్, ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీతో సామాజిక న్యాయశాఖ మంత్రి తావర్‌చంద్ గెహ్లోత్ చర్చలు జరిపినట్లు తెలిసింది. సామాజిక న్యాయశాఖకు అభిప్రాయాలు తెలిపిన ఎస్టీ జాతీయ కమిషన్, ఎస్సీ జాతీయ కమిషన్ సైతం తీర్పును సవాలు చేయాలని డిమాండ్ చేశాయి. సుప్రీంకోర్టు తీర్పును పునస్సమీక్షించాలని కోరాలా? లేదా అన్న అంశంపై తుది నిర్ణయాన్ని తీసుకునే బాధ్యతను జైట్లీకి అప్పగించినట్లు సమాచారం.

కామన్వెల్త్ క్రీడల్లో పతాకధారిగా సింధు



దిల్లీ : ఏప్రిల్ 4 నుంచి ఆస్ట్రేలియాలోని గోల్డ్ కోస్ట్‌లో కామన్వెల్త్ క్రీడలు ప్రారంభంకానున్నాయి. సుమారు 222మంది క్రీడాకారులు ఈ సారి కామన్వెల్త్ క్రీడల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఇది ఇలా ఉండగా భారత జట్టుకు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు నాయకత్వం వహించనుంది. టోర్నీలో భాగంగా ఏప్రిల్ 4న గోల్డ్ కోస్ట్‌లోని కరార స్టేడియంలో ఆరంభ వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా పీవీ సింధు త్రివర్ణ పతా కాన్ని చేత పట్టుకుని భారత జట్టుకు నాయకత్వం వహించ నుంది.

భారత జట్టులో మేరి కోమ్, సైనా నెహ్వాల్ లాంటి సీనియర్ క్రీడాకారులున్నప్పటికీ ఈ మధ్య కాలంలో సింధు సాధిస్తున్న విజయాలు ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తున్నాయి. అందుకే ఆమెను పతాక ధారిగా ఎంపిక చేసినట్లు భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధికారి ఒకరు

మిగతా 2లో ▶

నీరవ్ మోదీ వాచీలు ఆభరణాలు స్వాధీనం


రూ.26కోట్ల విలువైన పెయింటింగ్స్ లభ్యం

ముంబయి/దిల్లీ : పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ)లో జరిగిన రూ.13వేల కోట్ల కుంభకోణంలో ప్రధాన నిందితుడు వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ ఇళ్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మళ్లీ సోదాలు






ప్రారంభించారు. ముంబయిలోని ఆయన సముద్ర మహల్ లగ్జరీ రెసిడె న్షియల్ ఫ్లాట్‌లో ఈనెల 22 నుంచి ఈడీ, సీబీఐ అధికారులు తనఖీలు నిర్వహించారు. తాజాగా జరిగిన సోదాలో భారీగా వజ్రాభరణాలు, ఖరీదైన వాచీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు ప్రముఖ చిత్రకారులు అమృత షేర్‌గిల్, ఎంఎఫ్ హుస్సేన్ గీసిన చిత్రాలను గుర్తించారు. వాటి విలువ సుమారు రూ.26కోట్ల మేర ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. వీటితో పాటు రూ.15కోట్ల విలువైన ఆభరణాలు, రూ.1.4కోట్ల విలువైన ఖరీదైన వాచీలు,



మిగతా 2లో ▶

ఏపీ అంటే అంత చిన్న చూపా?




- మిగిలిన రాష్ట్రాలకు కేంద్రం ఎలా సాయం చేస్తోంది?
- కేంద్రాన్ని ప్రశ్నించిన చంద్రబాబు
- పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్

అమరావతి : సభ లేనప్పుడు ఎక్కడికక్కడ ప్రజ ల్లోకి వెళ్లాలని.. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి ప్రజలకు తెలియజేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతలకు సూచించారు. పార్లమెంటులో చోటుచేసుకుంటున్న పరిణామాలపై చంద్రబాబు శనివారం టీడీపీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మన పోరాటం మరింత ఉద్ధృతం చేయాలని.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని.. ప్రజల హక్కులు పరి రక్షించాలని వివరించారు. కేంద్రాన్ని మనం ఏం అడుగుతున్నాం..? వాళ్లు ఎందుకు ఇవ్వడంలేదు.. మిగిలిన రాష్ట్రాలకు ఎలా ఇస్తున్నారు..? అనే దానిపై ప్రజలను చైతన్యపరచాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఒకవైపు మనరాష్ట్రంలో ఆందోళనలు

మిగతా 2లో ▶

బెంబేలెత్తిస్తున్న స్పీడ్ బ్రేకర్లు



- అడుగడుగునా వాహన చోదకులకు అడ్డంకులు
- ప్రమాదాలు జరుగుతున్నా... పట్టించుకోని అధికారులు

విజయనగరం, న్యూస్‌లీడర్ : ఉత్తిపుణ్యానికి ఉసురుతీస్తున్నాయి.. రోడ్డున పోయేవారి ప్రాణాలు తోడేస్తున్నాయి. అడుగడుగునా స్పీడ్‌బ్రేకర్లతో వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. ఎక్కడ ఏ స్పీడ్‌బ్రేకర్ ఉందేమోనని చూసుకోవడమే సరిపోతోంది. అది జాతీయ రహదారా, రాష్ట్ర

మిగతా 3లో ▶

దుమ్కా ట్రెజరీ కేసులో
లాలూకు 14 ఏళ్ల శిక్ష

రాంచీ : దాణా కుంభకోణానికి సంబంధించిన నాలుగో కేసులో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఏడేళ్ల జైలుశిక్ష పడింది. ఈ కేసులో ఆయనను దోషిగా తేలుస్తూ రాంచీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం గత సోమవారం తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో నేడు న్యాయస్థానం ఆయనకు శిక్ష ఖరారు చేసింది. కాగా.. ఇదే కుంభకోణానికి సంబంధించిన మిగతా మూడు కేసుల్లోనూ లాలూకు

మిగతా 2లో ▶



జగమేమాయ!



మీకు ఇంటికి, జైలుకి తిరిగే బాధ తప్పింది సార్.. చాలా ఏళ్ళు ఇక్కడే హాయిగా ఉండొచ్చు!

బోరుల వద్ద బిందెల సవ్వడి



- చుక్క... చుక్క నీటి సరఫరా
- గంటలు తరబడి మహిళలు నిరీక్షణ
- చాలా చోట్ల అస్సలు నీళ్లే ఇవ్వని బావులు
- కానరాని జీవీఎంసీ వాటర్ ట్యాంక్‌లు
- నగరంలో తాగునీటికి...తహతహ
- వేసవిలో నీళ్లునములుతున్న అధికార యంత్రాంగం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మహా విశాఖ నగర ప్రజలకు మహా చిక్కువచ్చి పడింది. వేసవి కాలంలో ఆరంభంలోనే నీటి కష్టాలు మూడు చెరువులు నీళ్లు తాగిస్తున్నాయి. అభివృద్ధి ముసుగులో నగరంలో భవనాలు వెలిసిపోవడం, చెరువులు, గెడ్డలు సైతం ఆయా భవనాల్లో కలిసిపోవడం, అక్కడక్కడ పూర్వీకులు తవ్వించిన పెద్ద పెద్ద నేల బావులు సైతం కనుమరుగైపోవడంతో నగర ప్రజలందరి నీటి అవసరాలు కోసం ఒక వైపు జీవీఎంసీ అందిస్తున్న మంచినీటి కుళాయిలు, ఆ సౌకర్యం కూడా లేనివారికి వీధుల్లోకి జీవీఎంసీ వారు పంపించే వాటర్ ట్యాంక్‌లే శరణ్యం.

అయితే మున్సిపల్ వాటర్ పూర్తి స్థాయిలో అవసరాలకు సరిపడక పోవడంతో దగ్గర్లో వుండే బోరు బావులపైనే అంతా ఆధారపడుతున్నారు. ఎప్పుడైనా జీవీఎంసీ మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడితే బోరుబావులపైన, ఒక వేళ బోరుబావి మరమ్మత్తుకు గురైతే అప్పుడు మున్సిపల్ వాటర్‌పైన అలా బ్యాలెన్స్‌గా వెళ్తూ

మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | ఆదివారం 25-3-2018

బోరుల వద్ద బిందెల సవ్వడి

(మొదటి పేజీ తరువాయి)

వారి నీటి అవసరాలు తీర్చుకుంటున్నారు నగర వాసులు. అయితే ఒకేసారి ఆ రెండూ బంద్ అయితే అక్కడ ప్రజల పరిస్థితి ఏమిటన్నది వేరేగా చెప్పనవసరం లేదు. ఇప్పుడు అలాంటి గడ్డుకాలమే నగరవాసులు చవిచూస్తున్నారు. అప్పుడెప్పుడో వేసవి మధ్యలో నీటికి అవస్థలనుకొని భావించినవారికి ప్రారంభంలోనే నీటి కష్టాలు మొదలయ్యాయి. నగరవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో నీటికి అవస్థలు పడుతున్నారు. నగరంలో చాలా చోట్ల బోరుబావులు పూర్తిగా మరమ్మ త్తులకు నోచుకోగా, మరికొన్ని చోట్ల వున్న బోరు బావులు వద్ద మహిళలు బిందెలు పట్టుకొని గంటలు తరబడి నిరీక్షిస్తున్నప్పటికీ, బిందె నిండా లంటే కనీసం అరగంట పాటు వ్యవధి తీసు కోవడంతో నిరీక్షణ తప్పడం లేదు. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోరు ఎంత కొట్టినా నీరు పైకి రావడం లేదు.ఇక కొన్ని చోట్ల జీవీఎంసీ మంచినీటి పైపులైన్లు మరమ్మత్తులు పేరిట రోజులు తరబడి ఆయా ప్రాంతాలకు నీటి సరఫరా లేకపోవడంతో అక్కడ ప్రజలంతా దిక్కుతోచని పరిస్థితులు ఎదురుచూస్తున్నారు. జీవీఎంసీ 14 వ వార్డులోని నక్కవానిపాలెంలో పైపులైన్ మరమ్మత్తులు పేరిట గత మూడు రోజు లుగా మంచినీటి సరఫరా జరగడం లేదు. నీరడిగితే అధికారులు అదిగో, ఇదుగో అంటూ చెప్పుకొస్తున్నారు. కనీసం ప్రత్యామ్నాయంగా బోరుబావులను ఆశ్రయిద్దామని పలు బోరు బావులు వద్దకు వెళ్తే అవి చుక్కనీరు కూడా ఇవ్వడం లేదు. అక్కడక్కడ పనిచేసే బోరుబావులు వద్దే, దూరమైనా సరే మహిళలు ఇంటిల్లపాది బిందెలు పట్టుకొని అక్కడ వేచివుండాల్సిన దుస్థితి ఏర్పడింది. తీరా సరఫరా అయిన నీరు సైతం ఆ ఇంటి అవసరాలకు ఏమాత్రం సరిపడక పోవడంతో చాలా అగచాట్లు పడుతున్నారు.

చుక్క చుక్క పొదుపుగా నీరు వాడుకోవల్సిన దయ నీయమైన పరిస్థితులు ఏర్పడింది. కనీసం స్నానం చేసేందుకు కూడా మూడు రోజులుగా నీళ్లులేవంటూ స్థానికుల పలువురు పెదవిరిస్తుంటే, పాలు, పెరుగులాగే మినరల్ వాటర్ కొనుక్కొని తమ ఇంటికి తీసుకువెళు తున్నామంటూ మరికొం దరు పేర్కొం టున్నారు. కనీసం జీవీఎంసీ వాటర్ ట్యాంక్‌లు పంపించి ఆ ప్రాంత ప్రజలకు నీరం దించే చర్యలు కూడా అంతంత మాత్రంగానే వున్నాయంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు దిక్కుతోచని పరిస్థితులు ఎదుర్కొం టున్నారు. ఇక జీవీఎంసీ 58 వవార్డు రాజీవ్ నగర్‌లో కూడా ఇదే దుస్థితి ఏర్పడింది. అక్కడ కూడా పైపులైన్ మరమ్మత్తు పేరిట నీటికి బ్రేక్ పడింది. దీంతో ఈ ప్రాంత వాసులు సైతం నీటికి కటకటలాడుతున్నారు. ఈ ప్రాంతంలో కూడా బోరుబావులు మొరాయించాయి.ఇలా రిజర్వాయర్లు, మంచినీటి పైపులైను, బోరుబావులు మరమ్మత్తులు పేరిట స్థంభించిపోతుండడంతో నగర వాసులు నీటి కోసం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

వేసవి ప్రారంభం కాకముందే నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవల్సిన అధికారులు, చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టుగా వేసవి ప్రారంభమై ప్రజలు నీటి కష్టాలు పడుతున్న సమయంలో మరమ్మత్తు పనులు చేపట్టడమేమిటంటూ ? పలు వురు ప్రశ్నిస్తున్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ అంటూ తెగ ఆరాటపడిన అధికారులు వేసవి ప్రారంభం అయ్యాక ఆయా పనులకు ఉపక్రమిం చడం గమనార్హం. జీవీఎంసీ అధికారులు ముం దస్తు చర్యలు తీసుకోకపోవడం మూలంగానే నేడు వేసవి ఆరంభంలోనే నగరవాసులకు నీటి సమస్యలు ఉత్పన్నమౌతున్నాయని నగర వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

దుమ్కా ట్రెజరీ కేసులో లాలూకు 14ఏళ్ల శిక్ష

(మొదటి పేజీ తరువాయి)

శిక్ష పడిన విషయం తెలిసిందే.దుమ్కా కోశాగారానికి సంబంధించిన కుంభ కోణంలో ఆయనను దోషిగా తేలుస్తూ రాంచీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం సోమవారం తీర్పు వెలువ రించింది. ఈ కోశాగారం నుంచి అక్రమంగా రూ. 3.13కోట్లు విత్‌డ్రా చేసినట్లు ఆరోపణలు రావడంతో లాలూ, మరికొందరిపై కేసు నమోదైంది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం లాలూను దోషిగా తేల్చింది. కాగా.. ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో మాజీ ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రాను నిర్దోషిగా ప్రకటించింది.

1990లలో లాలూ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న ఈ కుంభకోణానికి సంబంధించిన కేసుల్లో లాలూపై దోష నిర్ధారణ జరగడం ఇది నాలుగోసారి. రూ.377.7 కోట్ల స్వాహాకు సంబంధించిన తొలి కేసులో 2013 సెప్టెంబర్ 30న లాలూ దోషిగా తేలారు. ఆ కేసులో ఆయనకు ఐదేళ్ల జైలు శిక్ష పడింది. దీంతో ఆయన లోక్‌సభ సభ్యత్వంపై అనర్హత వేటు పడింది. శిక్ష పూర్తయ్యాక ఆరేళ్ల వరకూ ఆయన.. ఎన్నికల్లో పోటీ చేయడానికి వీల్లేదు. అయితే కొన్ని నెలల పాటు జైలు శిక్ష అనుభవించిన లాలూ ఆ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యారు. ఇక దేవ్‌గఢ్ కోశాగారం నుంచి అక్రమంగా నిధులు విడుదల చేయడానికి సంబంధించిన రెండో కేసులోనూ లాలూకు శిక్ష పడింది. గత ఏడాది డిసెంబర్ 23 నుంచి ఆయన రాంచీలోని బిర్సా ముండా కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నారు. రూ.37.62 కోట్ల విత్‌డ్రాకు సంబంధించిన మరో కేసులో ఆయనకు ఈ ఏడాది జనవరి 24న ఐదేళ్ల జైలు శిక్ష పడింది. మరోవైపు జగన్నాథ్ మిశ్ర..

రెండు కేసుల్లో దోషిగా తేలగా, రెండింటి నుంచి విముక్తి పొందారు. రాంచీలోని దొరాందా కోశాగారం నుంచి రూ.139 కోట్లను అక్రమంగా విత్‌డ్రా చేయడానికి సంబంధించిన ఐదో కేసు.. పెండింగ్‌లో ఉంది.

నీరవ్ మోదీ వాచీలు ఆభరణాలు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

రూ.10కోట్ల విలువైన ఒక వజ్రపు ఉంగరాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు ఈడీ, సీబీఐ అధికారులు రూ.7,638కోట్ల విలువైన బంగారం, వజ్రాలు, ఖరీదైన రాళ్లు, ఆస్తులను అటాచ్ చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న నీరవ్ మోదీ, ఆయన వ్యాపార భాగస్వామి గీతాంజలి గ్రూప్ అధినేత మోహుల్ ఛోక్సీలపై మనీలాండరింగ్ కేసు కింద రెండు ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు. ముంబయి ప్రత్యేక కోర్టు వారిపై నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంట్లను జారీ చేసింది. విదేశాల్లో తలదాచుకుంటున్న అతనిని భారత్ తిరిగి రప్పించేందుకు అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. విచారణకు హాజరు కావాల్సిందిగా సీబీఐ అధికారులు పలుమార్లు ఈమెయిల్ ద్వారా సమన్లు పంపించినప్పటికీ అతడు హాజరు కావడం లేదు. పైగా తన పాస్‌పోర్టును రద్దు చేశారని, భద్రతా పరమైన కారణాలు, సీబీఐ చర్యల వల్లే తాను భారత్ రాలేకపోతున్నానని చెప్పుకొస్తున్నారు. గత నెల సీబీఐ అధికారులు జరిపిన సోదాల్లో నీరవ్‌కు చెందిన అత్యంత ఖరీదైన 10వేల రకాల విదేశీ చేతి గడియారాలను అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. వీటితో పాటు 21 ఆస్తులను అధికారులు జప్తు చేశారు.

ఐడీబీఐని మోసగించిన
42 మందిపై కేసులు

హైదరబాద్, న్యూస్‌లీడర్ : ఐడీబీఐను ఆర్థికంగా దెబ్బతీసే విధంగా వందల కోట్ల రూపాయలు రుణాలు అడ్డగోలుగా స్వీకరించి మోసగించేందుకు ప్రయత్నిం చిన పలువురు మోసగాళ్ల ఆటకట్టించేందుకు సీబీఐ రంగంలోకి దిగింది. ఈమేరకు బ్యాంకులో రూ.539 కోట్లు రూపాయలు అక్రమాలు జరిగినట్టు ఏసీబీ నిగ్గు తేల్చింది. ఇందుకు కారకులుగా భావించి ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 42 మందిపై సీబీఐ కేసులు నమోదు చేసి వారిని అరెస్టు చేసింది. ఈమేరకు బ్యాంకుకు మోసగించి పెద్ద ఎత్తున రుణాలు పొంది, ఎగవేసిన ఎం.లక్ష్మణరావు(అమలాపురం), ఎస్. సుధాకర్(భీమవరం), ఎన్‌వి సుబ్బరాజు(అత్తిలి),టి. చిన్నా వెంకటేశ్వరరావు(భీమవరం), ఎన్.రామరాజు(సికింద్రాబాద్), కేఎస్‌వీ ప్రసాద్‌రాజు(కూకటిపల్లి), ఎం. ఆంజనేయరాజు (మియాపూర్), పి.సునీల్ చౌదరి(నాచారం), పీవీ క్రిష్ణంరాజు(అమలాపురం), బెల్లా చంద్రశేఖర్‌రెడ్డి(జూబ్లీ హిల్స్), కేవీవీ సత్యనారాయణ రాజు(కాకినాడ), వికేష్‌కుమార్ అగర్వాల్(భీమవరం), ఎం. సురేంద్రవర్మ (ఉండి),టి. వెంకటేశ్వరరావు(భీమవరం), రమావత్‌బాబు(మేడ్చల్),జి. కొఠాయ్(హైదరాబాద్), కె. వెంకటరమణ(కాకినాడ),ఎస్.రవీంద్ర(అంబీర్‌పేట),కె. రంగరాజు(జూడిమెట్ల), ఎ.సాయిబాబు(హైదరాబాద్), ఎస్. వెంకటేశ్వరరెడ్డి(వెస్ట్ మర్రెడ్డిపల్లె,ఏవీవీఎస్ సాయిబాబా(సీతారామపురం)లపై సీబీఐ కేసులు నమోదు చేసింది. దీనిపై లోతుగా మరింత పరిశీలన జరుపుతోంది. ఈ వ్యవహారంలో ఎవరెవరి పాత్ర వుందన్న విషయమై ఆరా తీస్తోంది. బ్యాంకులు అధికారులు, సిబ్బంది సహకారం పై కూడా దృష్టి సారించింది.

కామన్వెల్త్ క్రీడల్లో పతాకధారిగా సింధు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. క్రీడాకారుల అభ్యర్థన మేరకు ఈసారి ప్రారంభ వేడుకల్లో భారత క్రీడాకారిణీలు చీరలకు బదులు కోటు, ట్రౌజర్ ధరించనున్న సంగతి తెలిసిందే. కామన్వెల్త్ క్రీడల్లో భారత్ పాల్గొనడం ఇది 15వ సారి. మొత్తం 15 క్రీడాంశాల్లో భారత్ క్రీడాకారులు బరిలోకి దిగుతున్నారు. మొత్తం 70 దేశాలు ఈ కామన్వెల్త్ క్రీడల్లో పాల్గొంటున్నాయి. 1930లో ప్రారంభమైన క్రీడల్లో భారత్ మొత్తం 438 పతకాలు సాధించింది.

ఎడబాటు ఏం బాబూ....?

(మొదటి పేజీ తరువాయి)

దశలవారీగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. . కేంద్ర ప్రభుత్వం తరఫున చేపట్టిన అనేక కార్యక్రమాలను, ఏపీకి ఇచ్చిన ప్రాజెక్టుల వివరాలను 9 పేజీల లేఖలో అమిత్‌షా ఈ సందర్భంగా ప్రస్తావించారు.గతంలో ఎప్పుడూ లేనంతగా కేంద్ర ప్రభుత్వం ఏపీకి అనేక కేటాయింపులు చేసిందన్నారు. పలు కేంద్ర విద్యాసంస్థలు, ఎయిమ్స్, ఇతరత్రా అంశాలు, విభజనచట్టంలోని అంశాలను అమిత్‌షా లేఖలో ప్రస్తావించారు. మూడు ఎయిర్‌పోర్టులను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా మార్చడం జరిగిందని, అమరావతిలో రైల్‌రోడ్ నిర్మాణానికి, 180 కి.మీ రింగ్‌రోడ్డుకు నిధుల విషయాన్ని ప్రస్తావించారు. కొత్త రైల్వేలైన్ నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు చెప్పారు. మెట్రో రైలు ప్రాజెక్టుకు సూత్రప్రాయ అంగీకరించినట్టు వివరించారు. చంద్రబాబు మాటలన్నీ కూడా అబద్ధాలు, నిరాధారాలు అని అమిత్‌షా ధ్వజమెత్తారు. ఎన్డీయే సర్కార్ ఏపీకి ఇచ్చే కేంద్ర సహాయాన్ని రెండింతలు పెంచిందని, బీజేపీ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదన్నారు. రాజధాని కోసం కేంద్రం విడుదల చేసిన నిధుల్లో కేవలం 8శాతం మాత్రమే ఏపీ వాడుకుందన్నారు. పోలవరానికి రూ.5,364కోట్లు కేటాయించామని చెప్పిన ఆయన చంద్రబాబు ప్రభుత్వం నుంచి జరిగిన తీవ్రమైన తప్పిదాలను ఎప్పటికీ విస్మరించలేమన్నారు.కేంద్రం నిధులకు సంబంధించి ఎలాంటి లెక్కలు ఇప్పటి వరకు చంద్రబాబు ప్రభుత్వం సమర్పించలేదని, ప్రభుత్వాలు ప్రతి పైసా ఖర్చుపై ప్రజలకు లెక్క చెప్పాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు.

చంద్రబాబు దిగిపోతే హోదా వస్తుంది

30 పంపులకు లెక్కలు కట్టారు. టెండర్లలో లేనివాటికి కోట్లు కుమ్మరించారు. మట్టి పేరుతో 67 కోట్లు నొక్కేశారు. జన్మభూమి కమిటీల పేరుతో ఒక్కో ఇంటికి రూ.20 వేలు వసూళ్లు చేస్తున్నారు. కొత్త పింఛన్ కు మూడు నెలల డబ్బులు ముందే తీసుకుంటున్నారు. నీరుచెట్టు పథంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వం విచిత్రమైన నాటకాన్ని ప్రదర్శిస్తోందన్నారు.

అరుణ్ జైట్లీ సూచించినట్లు 'స్పెషల్ స్టేటస్ వెహికల్' ఏర్పాటు చేస్తే.. హోదా హామీ ద్వారా ఏపీకి దక్కాల్సిన అన్నింటికి అన్ని మేళ్లూ అందుతాయని, ఈ విషయంలో బీజేపీపై ఎలాంటి అనుమానాలు అవసరంలేదని వీర్రాజు స్పష్టం చేశారు.అవినీతిని రుచిమరిగిన చంద్రబాబు తన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బలిచేస్తున్నారని దుయ్యబట్టారు.

ఏపీ అంటేే అంత చిన్న చూపా?

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నాయి, మరోవైపు ఈశాన్య రాష్ట్రాలకు 3వేల కోట్ల రూపాయలు ఇచ్చారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ అంటే అంత చిన్నచూపా..? అని సీఎం సూటిగా కేంద్రాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఒక పరిశ్రమ పెడితే కేంద్రానికి ఎంతో లాభమని జీఎస్టీ, ఐటీ ద్వారా భారీగా ఆదాయం కేంద్రమే పొందుతోందని ఎంపీలతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చెప్పారు. భారీగా ఆదాయం పొందుతూ కూడా రాష్ట్రాలపై కేంద్రం శీతకన్ను వేయడం దురదృష్టకరమని అన్నారు. అభివృద్ధి మాది...ఆదాయం మీదా..?అని ప్రశ్నించారు. భూమి,నీళ్లు,కరెంటు ఇచ్చేది రాష్ట్ర ప్రభుత్వమేనని.. కానీ ఆదాయంలో అధికభాగం పొందేది కేంద్రం అని స్పష్టం చేశారు. ఇది సబబు కాదు..ఈ పరిస్థితులు మారాలన్నారు. కియా మోటార్స్, హీరో మోటార్స్‌తో కేంద్రానికి ఎంత ఆదాయం వస్తుంది..?.. దీనికి ప్రతిగా రాష్ట్రాన్ని కేంద్రం ఎందుకు ఆదుకోదు అని ఆయన పేర్కొన్నారు. మన కష్టంతో వరుసగా నాలుగేళ్లు రెండంకెల వృద్ధి సాధించామని సీఎం గుర్తుచేశారు. సగటున ఏడాదికి 10.5శాతం వృద్ధి సాధించామని...స్వయంకృషితో ప్రగతి సాధిస్తూ అన్నిరంగాల్లో సమ్మిళిత వృద్ధి చెందుతున్నామని వివరించారు.

27న అప్పన్న కల్యాణానంతరం ఆర్టీసీ బస్సు సౌకర్యం

సింహాచలం, న్యూస్‌లీడర్: ఈ నెల 27న తేదీ రాత్రి శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వార్షిక కల్యాణానంతరం సింహగిరి నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు తిరుగుతాయని దేవస్థానం అధికారులు తెలిపారు. హనుమంతవాక, గాజువాక, ద్వారకాబస్ స్టేషన్, పాతపోస్టాఫీసు, హనుమంతవాక, తగరపువలస, మద్దిలపాలెం, కొత్తవలస, చోడవరం తదితర ప్రాంతాలకు బస్సులు ప్రయాణిస్తాయని పేర్కొన్నారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- సరస్వతి పార్కు నుండి జీవీఎంసీ గాంధీ పార్కు వరకు ర్యాలీ
- వీపీఎస్ఎంటీడబ్ల్యూయూ (సీఐటీయూ) నాయకులు డిమాండ్

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: పోర్టు పరిధి విశాఖ కంటైనర్ టెర్మినల్‌లో శ్రీనివాసట్రాన్స్‌పోర్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని విశాఖ పోర్టు స్టైవడార్ మోటర్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్(సిఐటియూ) అధ్యక్షుడు బి. జగన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సరస్వతి పార్కు నుండి జీవిఎంసీ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ 10 సంవత్సరాలు నుండి పనిచేస్తున్న 95 మంది డ్రైవర్లు పనిచేస్తున్నారని, వీరు ఆ సంస్థ నిబంధనలకు అనుగుణంగా నైపుణ్యంతో విధులు నిర్వహిస్తున్నారన్నారు. వీరిని శ్రీనివాసట్రాన్స్ పోర్టు యాజమాన్యం చట్టవిరుద్ధంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఫిబ్రవరి 13 నుండి విధులు నుండి నిలపుదల చేయడం అన్యాయమన్నారు. సమస్యను సామరస్యంగా చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి ప్రయత్నాలు చేసినప్పటికి యాజమాన్యం మొండిగా వ్యవహరించడంపై ఈ ధర్నా చేపట్టడం జరిగిందన్నారు. 10 సంవత్సరాలు నుండి పనిచేస్తున్న తెలుగు కార్మికులను తొలగించి వేరే రాష్ట్రాల నుంచి కార్మికులను పెట్టుకుని పనిచేయించడం సరైంది కాదన్నారు. అలాగే చట్టప్రకారం ఉన్న కార్మికులుకే ఉద్యోగం కల్పించాలన్నారు. లేబర్ కమిషనర్, పోర్టు చైర్మన్, జిల్లా కలెక్టర్‌లకు కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. జిల్లా యంత్రాంగం పరిష్కారం చేయకపోవడంతో ఆందోళనకు సిద్ధమయ్యామన్నారు. ఇప్పటికైనా కార్మికులు ను విధుల్లోకి తీసుకోకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని జగన్ హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బి. జగన్, ఎ. వెంకటరావు, సభ్యులు నాగేష్, రమేష్, శ్రీను, రామారావు, త్రినాద్, అప్పారావు, నాయకత్వం వహించారు. ర్యాలీ కార్మికులు పాల్గొని నినాదాలు చేశారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

సాదాసీదాగా జెడ్‌పీ
సర్వసభ్య సమావేశం

అసహనంతో వెనుతిరిగిన ప్రజాప్రతినిదులు
అధికారుల పనితీరు బాగోలేదంటూ ఆక్షేపణ


సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, చైర్‌పర్సన్, ఏజేసీ, సీఈఓ

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ అధ్యక్షతన శనివారం జడ్ పీ సమావేశ మందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశం చాలా సాదా సీదాగా ముగిసింది. ప్రభుత్వసంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవ్వడంలో అధికారుల అలసత్వం కనిపిస్తోందని ప్రజాప్రతినిదులు అసహనం వ్యక్తంచేశారు. మండలాల్లో జరుగుతున్న చాలా పనులకు కనీసం జెడ్‌పీటీసీ, ఎంపీటీసీలకు సమా చారం కూడా ఇవ్వడం లేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇరిగేషన్ శాఖతో ప్రారంభమైన సర్వసభ్యసమావేశం డ్వామా, వైద్యఆరోగ్యశాఖ, వ్యవ సాయశాఖల జిల్లాస్థాయి అధికారులువెల్లడించిన వివ రాలతో కొనసాగింది. వేసవికాలం సమీపిస్తుండటంతో జిల్లా వ్యాప్తంగా నీటిఎద్దడిని తట్టుకొనేందుకు జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ నీటిపారుదలశాఖ అధికారులుతో కలిసి యాక్షన్ ప్లాన్ రూపొందించారు. నీటిఎద్దడి అధికంగా వున్న గ్రామీణప్రాంతాల్లో బోర్‌వెల్స్ వేసేందుకు, గిరిజన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళిక తయారుచేశారు. ఉపాదిహామీపథకంలో ఖర్చుచేసిన నిదులవివరాలను సంబంధిత శాఖాధికారులు సభకు తెలియజేశారు. వైద్యఆరోగ్యశాఖలో పీహెచ్‌సీల్లో మందులు, సిబ్బంది కొరతవుందని, వైద్యం తగిన సమయంలో అందడం లేదని ఉన్నంతలో సిబ్బంది మెరుగైనసేవలందిస్తున్నారని సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. వ్యవసాయ రంగంలో సబ్సీడీ పై రైతులకు ఇచ్చిన ట్రాక్టర్ల కేటాయింపుల విషయంలో అవకతవకలు జరిగాయని కొందరు సభ్యులు ఆరోపించారు. వచ్చేసీజన్లో రైతులకు విత్తనాలు సరైన సమయంలో అందించాలని సభ్యులు కోరారు. అసెంబ్లీ సమావేశాలు కావడంతో ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు, ఎంపీలు సభకు హాజరుకాకపోవడంతో ప్రధాన అంశాలు చర్చకు రాలేదు. ఈకార్యక్రమంలో జెడ్‌పీసి ఈఓ. జయప్రకాష్‌నారాయణ్, ఏజేసీ సిరి, వివిద శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విదేశీ ఉన్నత కోర్సులపై అవగాహన


ఫైర్‌లో పాల్గొన్న విద్యార్థులు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విదేశాల్లో ఉన్నత చదువులు అభ్యసించేందుకు కావాల్సిన సూచనలు ఇవ్వడమే ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ యొక్క ఉద్దేశ్యమని ఐవీవై ఒవర్‌సీస్ సంస్థ డైరక్టర్స్ బి. రామ్‌కుమార్, బి.సిరిగిరి శ్రీనివాస్ రావ్‌లు సంయుక్తంగా తెలియజేశారు. డైమండ్ పార్కు దరి వున్న ఫ్యార్చున్ హోటల్‌లో శనివారం ఎడ్యూకేషన్ ఫెయిర్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిటెక్, ప్లస్ టూ విద్యార్థులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. తమ సంస్థ నేడు ఆస్ట్రేలియా, కెనడా దేశాల యూనివర్శిటీ కోర్సులు, వాటి వివరాలు, ఇంటర్వ్యూ అంశాలు, అడ్మిషన్స్ ఫార్మెట్, ఉద్యోగవకాశాలు వంటి విషయాలపై తమ సిబ్బంది ద్వారా అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. వైజాగ్ హెడ్ ఆఫీస్‌గా హైదరాబాద్‌లో 3 కార్యాలయాలు, అలాగే విజయవాడ, గుంటూరు, కాకినాడలో తమ బ్రాంచ్‌లు సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. 2011లో తమ సంస్థ స్థాపించినప్పటి నుండి 5వేల మంది విద్యార్థులను పంపించడం జరిగిందన్నారు. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, అమెరికా, యూకె, ఐర్‌ల్యాండ్, యూరప్, సింగపూర్ తదితర దేశాల యూనవర్శిటీలతో వున్న ఒప్పందాలు మేరకు పూర్తి వివరాలుతో పాటు, విస్సా వంటి సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.

ఉచిత హోమియో వైద్యసేవలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: స్ఫూర్తి సేవాసంస్థ ఆద్వర్యంలో ఉచిత హోమియో సేవలందిస్తున్నట్లు ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సంస్థ కార్యనిర్వాహక దర్మకర్త నీలి జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతినెల చివరి ఆదివారం రోగులకు ఉచితంగా హోమియో మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఈనెల చివరి ఆదివారం 25తేదీన ఉదయం 9.30 గం.నుంచి మద్యాహ్నం 1గం.వరకూ పెందుర్తి దగ్గరున్న సిరిపల్లి గ్రామంలో శ్రీసాయిభాలాజీనగర్ లేఅవుట్లో వున్న స్ఫూర్తిసేవాసదన్ లో ఉచిత హోమియో వైద్యశిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ బివి భాస్కర్ రోగులందరికీ వ్యాది నివారణకు తగు సూచనలిస్తారన్నారు. వ్యాది నివారణకు కావల్సిన మందులన్నీ స్ఫూర్తి సంస్థ ద్వారా ఉచితంగా ఇస్తామన్నారు. ఈకార్యక్రమాన్ని అవసరమైన అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉచిత వైద్యశిబిరాలు నిర్వహణ



గాజువాక, న్యూస్ లీడర్ : సామాజిక సేవా భాద్యతలో భాగంగా ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టు, ఎమ్ పిఎమ్ ట్రస్టు ద్వారా పేదలకు ఉచితంగా వైద్య శిభిరాలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు ట్రస్టు సభ్యులు మాజీ కార్పోరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు తెలి పారు. కార్యక్రమంలో భాగంగా శనివారం గాజువాకలో సభ్యులు దొడ్డిరమణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఉచిత వైద్యశిభిరాల నిర్వహణకు సంభందిచిన విధి విదానాలను వివరించారు. ప్రదానంగా అర్బన్ జిల్లా వ్యాప్తంగా 100 మెగా వైద్యశిబిరాలు నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. నందమూరి తారక రామారావు ఆశయాలతో ఏర్పాటైన ట్రస్టు ద్వారా ఉచిత వైద్య కార్యక్రమాలు నిర్వహించేందుకు భారీ ప్రణాళికను సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. ఇప్పటికే విశాఖలో ఉచిత వైద్య శిభిరాలు ప్రారంభమైయ్యాయని తెలిపారు. దండవైద్యశిభిరంలో వైద్య పరీక్షలు చేయించు కోవాలను కునేవారు తప్పని సరిగా అధార్ కార్డు జిరాక్స్, ఓటరు కార్డు, రేషన్ కార్డులు ఉండాలని తెలిపారు. కంటి వైద్యానికి సంభందించి వైద్య పరీక్షలతో పాటుగా ఉచితంగా అపరేషన్‌లు నిర్వహించడమే కాకుండా అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు వారు తెలి పారు. అన్నివర్గాలకూ ఉచితంగా వైద్యాన్ని అందిం చాలన్నదే ట్రస్టు ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈనెల 27వ తేదీన 50వ వార్డు వికాస్ నగర్‌లోగల ఇండోర్ స్టేడియంలో వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్లే వెంకినాయుడు, మహ్మద్ రఫీ, టిఎన్‌టియూసి నాయకులు బొడ్డు పైడిరాజు, బొడ్డు శివరాజేష్ యాదవ్, మంత్రి మంజుల, తదితరులు పాల్గోన్నారు.

ఏప్రిల్‌లో సమ్మెకు సిద్ధం

- ముఠా కళాసీల కూలీ రేట్ల ఎగ్రీమెంట్ చేయాలి
- సీఐటీయూ, ఎఐటీయూసీ డిమాండ్

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: ముఠా కళాసీల కూలీ రేట్ల ఎగ్రిమెంట్‌ను యాజమాన్యాలు వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఏప్రియల్‌లో సమ్మెలోకి వెళ్ళడానికి సిద్ధంగా వున్నామని సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు వై. రాజు, ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బారావు డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఠా కళాసీల కూలీ రేట్ల ఎగ్రిమెంట్ పై యాజమాన్యాలు కార్మిక సంఘాల తో చర్చించాలని అన్నారు. పూర్ణా మార్కెట్ తో పాటు నగర పరిధిలో ప్రజలకు ఆహార ధాన్యాలు విక్రయిస్తున్న హోల్ సెల్, రిటైల్ వర్తకులు వద్ద అనేక సంవత్సరాల గా పని చేస్తున్న కళాసీలకు పనికి తగిన జీతం రావడం లేదని పేర్కొన్నారు.ప్రతి రెండేళ్ళ కు కూలీ రేట్లు పెంచాలని ఎగ్రిమెంట్ ఉన్నప్పటికీ యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని చెప్పారు.గత రెండు సంవత్సరాల ఎగ్రిమెంట్ ఈ ఏడాది ఫిబ్రవరి 28 తో ముగిసిందని తెలిపారు. దీని పై కార్మిక సంఘాలు యాజమాన్యాలతో చర్చించడం జరిగిందని కూడా చెప్పారు. కానీ యాజమాన్యాలు కళాసీల పట్ల నిరంకుశంగా ప్రవర్తిస్తున్నాయని పేర్కొన్నారు. యాజమాన్యాలు కార్మిక చట్టాలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు.యాజమాన్యాల మొండి వైఖరిని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని చెప్పారు. దీని పై ఇప్పటి కే జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. వచ్చే జీతంతో కుటుంబాలను పోషించుకోలేక అప్పులుచేసి బ్రతకాలిసిన పరిస్థితుల్లో కళాసీల ఉన్నారని అన్నారు. యాజమాన్యాలు స్పందించకపోతే ఏప్రిల్ ఒకటి నుంచి ఏ రోజైన తాము సమ్మె లోకి వెళ్లే అవకాశం ఉందని వెల్లడించారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బారావు

గ్రామస్వరాజ్య అభివృద్ధే లక్ష్యం

బ్రెడ్స్ సంస్థ ప్రతినిధులు


సమావేశంలో మాట్లాడుతున్న ప్రజ్ఞ

దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: పేదరిక నిర్మూలనే ధ్యేయంగా తమ సంస్థ నిర్విరియంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని బాపూజీ రూరల్ ఎన్‌లైటన్‌మెంట్ డవలప్‌మెంట్ సొసైటీ(బెడ్స్) ప్రతినిధి ప్రజ్ఞ పాతక్ తెలిపారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజ్ఞ మాట్లాడుతూ మురికివాడల అభివృద్ధికి కమిటీల ద్వారా సమస్యలు, విద్యుత్, ఇళ్ళ పట్టాలు, త్రాగు నీరు, ఆహార వస్తువులు, మరుగదొడ్ల నిర్మాణం తదితర సేవలతో పాటు ప్రభుత్వ పథకాలు చేరవేయడం జరుగుతుందన్నారు. అలాగే పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. బ్రెడ్స్ సేవా సంస్థ శ్రీకాకుళం, కొత్తూరు మండలం రాయల అను గ్రామంలో గెల్లంకి రమనయ్య(రిటైర్డ్ టీచర్) దారపు నాగేశ్వరరావు వారి అలోచనలు మేరకు బాపూజీ ఆశయాలకు అనుగుణంగా గ్రామ స్వరాజ్య అభివృద్ధికి లక్ష్యంగా 1983వ సంవత్సరంలో ఈ సంస్థ స్థాపించడం జరిగిందన్నారు.

క్షయరహిత సమాజమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్ కుమార్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: క్షయవ్యాదిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రతిఒక్కరూ నాయకుల్లా పనిచేయాలని క్షయరహిత సమాజాన్ని తయారుచేయడమే తన లక్ష్యమని జిల్లాకలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మార్చి 2౩4తేదీ ప్రపంచక్షయవ్యాది నివారణదినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లాపరిషత్ వరకూ క్షయనివారణ శాఖ ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం జెడ్‌పీలో అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన అయన జెండాఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ 2025నాటికి దేశ వ్యాప్తంగా క్షయ వ్యాది నిర్మూలన జరగాలని ప్రధాని నరేంద్రమోడి పిలుపునిచ్చారన్నారు. ఒక వ్యక్తికి సోకిన వ్యాదిని తగ్గించడానికి 20లక్షల రూపాయిలు ఖరీదైన మందులు ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాది సోకకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి వుండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 64 పరీక్షా కేంద్రాలున్నాయని అనుమానం వున్న ప్రతిఒక్కరూ తప్పనిసరిగా చికిత్సచేయించుకోవాలని సూచించారు. విద్యాసంస్థలు, వ్యాది ప్రబలే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వమిస్తున్నామన్నారు. వరల్డ్‌విజన్, విహెచ్, విశ్వాస్ వంటి సంస్థల భాగస్వామ్యంతో క్షయవ్యాది నివారణ చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లా క్షయనివారణ అధికారి వసుందర వివరాలు తెలుపుతూ గతంలో వ్యాదిగ్రస్తుడు 24నెలలు మందులు వాడాల్సిన పరిస్థితి వుండేదని ఇప్పుడు కేవలం 9నెలలు వాడితే సరిపోతుందన్నారు. రోగికి మందులు వాడుతున్న సమయంలో నెలకు రూ.500 చొప్పున ప్రభుత్వం సహాయం అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రమేష్, నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ దేవి అధికసంఖ్యలో నర్సులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

జగత్ కళ్యాణంపై జనాల్లో ఆందోళన...

ఆదివారమే నవమి అంటున్న పురోహితులు


నాగబాబు శర్మ

గాజువాక, న్యూస్ లీడర్ : దేశ వ్యాప్తంగా ఈనెలలో ఘనంగా భక్తులు నిర్వహించనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవం పై శ్రీరామ భక్తుల్లో అందోళన మొదలైంది.సాక్షాత్తు అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శ్రీరామనవమి కళ్యాణ మహోత్స నిర్వహణకు 26వ తేదీని ప్రకటించడం ఒక అంశమైతే వివిధ పుణ్యక్షేత్రాలు ముద్రించిన పంచాంగాలతో పాటుగా క్యాలెండర్లలో పలు తేదీలు ఉండటం, ప్రధానంగా వేములవాడ దేవస్థానం ముద్రించిన క్యాలెండర్‌లో, టిటిడి దేవస్థానం ఆదివారమే శ్రీరామనవమిగా ముద్రించారు. భద్రాచలం దేవస్థా నం ముద్రించిన క్యాలెండర్‌లో మాత్రం 26 సోమవారం శ్రీరామ నవమి అని ముద్రించడంతో దైవ దర్శనానికి ఏ పుణ్యక్షేత్రానికి వెళ్ళి దర్శించుకోవాలో తెలియని పరిస్థితులు ఉత్పన్న మైయ్యాయని భక్తులు వాపోతున్నారు. శ్రీరామ నవమి నిర్వహణపై భక్తుల్లో ఉన్న ఆందోళన నేపధ్యంలో గాజువాకకు చెందిన వెలమల పల్లి నాగబాబు శర్మ మాట్లాడుతూ పండుగల నిర్వహణపై వస్తున్న ఆందోళనలపై భక్తుల్లో అయోమయం ఉన్న మాట వాస్తవమేనని అయన తెలిపారు. దశమిరోజు కళ్యాణం శుభపరిణామం కాదని తెలిపారు. ఒంటి మిట్ట పుణ్యక్షేత్రంలో ఈనెల 30వరకూ శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా ప్రాంతల ప్రజల మనోభావాలు కారణంగా మహోత్సవాలు నిర్వహిస్తూ ఉంటారని తెలిపారు. 25వ తేదీ మధ్యాహ్నంకు నవమి దొరబడుతుందని తెలిపారు. 26 తేదీ సూర్యోదయం వచ్చే నాటికి ముగుస్తుందని నాగబాబు శర్మ తెలిపారు.

సీతారామ కళ్యాణ పెళ్ళి రాట



మల్కాపురం, న్యూస్‌లీడర్: 45వ వార్డు ఏకేసీ & ఏఎస్‌సీ, రాజీవ్ కోలనీలలో శ్రీ విఘ్నేశ్వర సీతరామ లక్ష్మణ హనుమాన్ సాయిబాబ సుబ్రహ్మణ్య అభయాంజనేయ అలయంలో సీతరామ కాళ్యాణ మహోత్సవములు సందర్భంగా శనివారం సీతరామ కాళ్యాణ పెళ్లి రాట వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అలయ ధర్మకర్త గుండవునాగేశ్వరరావు దంపతులు, అలాగే జెర్రిపోతుల బాబురావు దంపతులు, కోదురుసూరిసత్యం దంపతులు, గణేషమిత్రా, గెదలరమణ, అడపారమణ, జె అప్పలనాయుడు, గ్రామ మహిళలు పాల్గొన్నారు

బెంబేలెత్తిస్తున్న స్పీడ్ బ్రేకర్లు

(మొదటి పేజీ తరువాయి)

రహదారా, ఆఖరికి పట్టణంలోని రహదారా లేక ఒక కాలనీలోని రహదారా అన్నది లెక్కకాదు. ఏ రహదారి చూసినా అడుగడుగునా స్పీడ్‌బ్రేకర్లే. అవికూడా అరఅడుగు నుంచి అడుగు ఎత్తువరకు వేస్తున్నారు. ఎవరికి నచ్చినట్లు వారు వేసుకుంటున్నారు. ఎవరికి ఎలా తోస్తే అలా చేస్తున్నారు. కాలనీలో మీ ఇంటిముందు కూడా కావాలంటే మీరు కూడా ఒక స్పీడ్‌బ్రేకర్ వేసుకోవచ్చు.

నిబంధనలు గాల్లోకి..

అసెంబ్లీలో చట్టం చేశారు. ఉన్నతాధికారులు అవసరం మేరకు నియమనిబంధనలు ఆ చట్టాలకు జతచేశారు. ఎక్కడెక్కడ ఏ పరిస్థితుల్లో స్పీడ్‌బ్రేకర్లు వేయాలన్నదానికి ఒక దిశానిర్దేశం ఉంది. ఇది రోడ్ల భవనాలశాఖ, పోలీసులు సంయుక్తంగా ఆలోచించి అవగాహనతో చేయాల్సిన కార్యక్రమం. కానీ ఇప్పుడు ఎవరికివారే నిర్ణేతలయ్యారు. అదొక శివారు కాలనీ. అందులో ఓ మారుమూల చిన్నపాటి రహదారి. అక్కడ కూడా ఓ స్పీడ్‌బ్రేకర్ వెలిసింది. ఎందుకూ అంటే వాళ్లింట్లో చిన్నపిల్లలున్నారు. వారు రోడ్డుమీదే తిరుగుతుంటారు. వాహనాలు వస్తే ప్రమాదం కాబట్టి అప్పటికప్పుడు రాత్రికి రాత్రి ఒక స్పీడ్‌బ్రేకర్ వేసేసుకున్నారు. ప్రస్తుతం జిల్లా కేంద్రమైన విజయనగరం పట్టణంతో పాటు జిల్లాలోని అన్నిగ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

జాతీయ రహదారులపై కూడా..

నిబంధనల ప్రకారం జాతీయ రహదారులపై ఎత్తైన స్పీడ్‌బ్రేకర్లు వేయకూడదు. కానీ విజయనగరం పరిసర ప్రాంతాల్లో ఉన్న జాతీయ రహదారులపై ఎక్కడబడితే అక్కడే స్పీడ్‌బ్రేకర్లు దర్శనమిస్తాయి. ఇక్కడ కూడా ఎవరికివారు నచ్చినచోట్ల స్పీడ్‌బ్రేకర్లు వేసేసుకుంటున్నారు. బైపాస్ రహదారుల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

రోడ్డుకు అడ్డంగా డ్రమ్ములు...

ఇవి చాలవన్నట్లు రహదారులపై అటూ ఇటూ అడ్డంగా ఇసుకతో నింపిన డ్రమ్ములను పెడుతున్నారు. మరికొన్ని చోట్ల ఏకంగా రోడ్లకు అడ్డంగా బారీకేడ్లను ఉంచుతున్నారు. ఇది ఏ చట్టంలో ఉందో తెలీదు. విజయనగరం నుంచి విశాఖపట్నానికి వెళ్లే రహదారిలో అడుగడుగునా రోడ్డుకు అడ్డంగా ఈ డ్రమ్ములే కనిపిస్తాయి. వాహనదారులు తమ వాహనాన్ని పాముమాదిరిగా మెలికలు తిప్పుతూ నడపాలి. ఏమాత్రం ఏమరుపాటు వచ్చినా ప్రాణాలు గోవిందా!

ఇదేమిచోద్యం :

అసలు ఎవరు చెప్పారు, ఏమిచెప్పారో అంతుపట్టడం లేదు. వాహనాల వేగాన్ని నిరోధించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు చూడకుండా కేవలం స్పీడ్‌బ్రేకర్లపైనే ఆధారపడడం ఆశ్చర్యం కలిగిస్తోంది. నిజానికి వాహనదారులు పరిమితికి మించి వేగంతో వెళుతుంటే వారిని నిరోధించాల్సిన బాధ్యత పోలీసువారిదే. ట్రాఫిక్ పోలీసులు, సివిల్ పోలీసులు తమ విధినిర్వహణలో భాగంగా వేగంగా వెళ్లే వాహనాలను గుర్తించి, అటకాయించి వారిపై చర్యలు తీసుకోవాలి. జాతీయ రహదారులపై స్పీడ్‌గన్ ఉపయోగించి వాహన వేగాన్ని నియంత్రించాలి. విశేషం ఏమిటంటే విధుల్లో ఉన్న పోలీసులు ఎవరూ కూడా వాహన వేగాన్ని గమనించడం లేదు. వారు అటూ ఇటూ తిరుగుతో, సెల్‌ఫోన్‌లో మాట్లాడుకుంటో, రోడ్డుప్రక్కన వాహనదారులను అదిలిస్తో కాలక్షేపం చేస్తున్నారు. కంటిముందు ఏ వాహనం వేగంగా వెళ్లినా వారు పట్టించుకోరు. రోడ్డుకు అడ్డంగా డ్రమ్ములు పెట్టేసి, బారీకేడ్లు ఏర్పాటుచేసేసి, స్పీడ్‌బ్రేకర్లు వేసి చోద్యం చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. అంతే తప్ప వేగాన్ని నిరోధించేందుకు తమవంతు ప్రయత్నం మాత్రం చేయడం లేదు.

ప్రాణాంతకం..

ఇలా ఎక్కడ బడితే అక్కడ స్పీడ్‌బ్రేకర్లను వేయడం వలన, రోడ్డుకు అడ్డంగా డ్రమ్ములు పెట్టడం వలన ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నాయో అటు పోలీసులు కానీ, ఇటు రోడ్ల భవనాలశాఖ అధికారులు కానీ గ్రహించడం లేదు. స్పీడ్‌బ్రేకర్లు అరడుగు పైన ఉండడంతో వాహనాలు వాటిపైనుంచి వెళ్లిన సందర్భంలో తిరగబడుతున్నాయి. భారీ వాహనాలు అక్కడ సడన్‌గా బ్రేక్ వేయడంతో అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇంకో విశేషమేమిటంటే స్పీడ్‌బ్రేకర్లు ఉన్న విషయంగాని, డ్రమ్ములు పెట్టిన విషయం కానీ ఎక్కడా సూచిక బోర్డులు ఉండవు. రాత్రివేళల్లో దగ్గరకి వచ్చేంతవరకు అవి కనిపించవు. అప్పుడు బ్రేక్ వేసినా ఫలితం ఉండదు. ఇలా ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒక్కొక్కసారి ప్రాణాలే పోతున్నాయి. హెల్మెట్ పెట్టుకోండి ప్రాణాలు రక్షించుకోండి అంటూ ఊదరగొడుతున్న పోలీసులు స్పీడ్‌బ్రేకర్ల విషయంలో ఎందుకు ఆలోచించలేకపోతున్నారో అర్థం కావడం లేదన్న విమర్శ సర్వత్ర వ్యక్తమవుతోంది. "మీ ప్రాణం కోసమే మా తాపత్రయం" అని చెబుతున్న పోలీసులు వాహనదారుల ప్రాణాలతో ఇలా ఎందుకు చెలగాటమాడుతున్నారో బోధపడదు. రోగాన్ని బట్టి మందువేయాలి. వాహనవేగాన్ని నిరోధించడానికి చట్టపరంగా దారులున్నాయి. అవన్నీ వదిలేసి ఇలా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం ఎంతవరకు సబబు అని పలువురు వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. బహుశా ఏదో జరగరానిది జరిగి కొన్ని ప్రాణాలు పోతేనేగాని అటు పోలీసులు గాని, ఇటు అధికారులుగానీ స్పందించరేమో!

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్
విశాఖపట్నం
ఆదివారం 25-3-2018

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు ఫాల్గుణ మాసం శుక్లపక్షం

శు. అష్టమి ఉ. 8:02 వరకు
నవమి (మర్నాడు సూ.ఉ.ముందు)
తె. 5:55 వరకు
ఆరుద్ర మ. 2:11 వరకు
వర్జ్యం రా. 1:28 నుండి 2:59 వరకు
దు.ము. సా. 4-24 నుండి 5-18 వరకు
రా.కా. సా. 4-30 నుండి 6-07 వరకు

ఆపరేషన్ ద్రవిడ

"ఆపరేషన్ ద్రవిడ.." ప్రస్తుత భారత రాజకీయాలకు తీవ్ర ప్రమాద సంకేతాలనందిస్తున్న వార్త. దక్షిణాదిని జయించేందుకు ఓ జాతీయ పార్టీ పన్నుతున్న పన్నాగమే ఈ "ఆపరేషన్ ద్రవిడ" అంటూ బీజేపీ మాజీ నేత, ప్రస్తుత ఏపీ ప్రత్యేక హోదా సాధన ఉద్యమ నాయకుడు, సినీనటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశమవుతున్నాయి. నిన్నటి వరకూ ఎదురే లేదనుకున్న నరేంద్ర మోడీకి ఎదురుగాలి మొదలైంది. ఒకవైపు ప్రజల్లో వ్యతిరేకత అంత కంతకూ పెరుగుతుండగా మరోవైపు మిత్ర పక్షాలతో దూరమూ, వైరమూ కూడా పెరుగుతున్నాయి. వరుస ఉప ఎన్నికల ఫలితాలతో పాటు, సంఖ్యా బలం ఉండి కూడా పార్లమెంట్‌లో అవిశ్వాసాన్ని ఎదుర్కోలేక పలాయనం చిత్తగిస్తున్న తీరే ఇందుకు నిదర్శనం. ఈ పరిస్థితుల్లో 2019 ఎన్నికలను గెలవడం అధికార పక్షానికి సవాలుగా మారుతున్నది. బీజేపీ ప్రధానంగా ఉత్తర భారతంలోనే బలమైన పునాదులు కలిగి ఉన్నది. ప్రస్తుతం బీజేపీ పాలిత రాష్ట్రాలన్నీ ఉత్తరాదిలోనే ఉండటం గమనార్హం. వాటి ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతి, అసహన, విద్వేషపూరిత రాజకీయాలతో పాటు, సహజంగా ఉండే ప్రభుత్వ వ్యతిరేకత రాబోయే ఎన్నికల్లో బీజేపీని గణనీయంగా ప్రభావితం చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలను పసిగట్టిన కాషాయదళం ఆ నష్టాన్ని దక్షిణాదిలో పాగా వేయడం ద్వారా పూడ్చుకోవాలని పావులు కదుపుతున్న సంగతి బహిరంగ రహస్యమే... ఇందుకోసం దక్షిణాదిలోని ప్రతి రాష్ట్రానికి ఓ ప్రత్యేక పన్నాగాన్ని రచిస్తున్నట్టు కథనాలు వెలువడుతున్న నేపథ్యంలోనే శివాజీ ఈ "ఆపరేషన్ ద్రవిడ" వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నది. ద్రవిడ రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలన్నిటినీ నిర్వీర్యం చేసి, మింగేసి తాము నిలదొక్కుకోవడమే ఈ "ఆపరేషన్ ద్రవిడ" లక్ష్యమని ఆయన ఆరోపిస్తున్నారు. ఈ వ్యూహంలో భాగంగా ఏపీ, తెలంగాణ కోసం "ఆపరేషన్ గరుడ", కర్ణాటకలో "ఆపరేషన్ కుమార", తమిళనాడు, కేరళకు కలిపి "ఆపరేషన్ రావణ" పేరుతో ఈ మిషన్ అమలు జరగబోతున్నట్టు ఆయన సంచలన వ్యాఖ్యలు చేసారు. నాకుండే ఇబ్బందుల రీత్యా నేను ఆ పార్టీ పేరు గానీ, వ్యక్తుల పేర్లు గానీ వెల్లడించలేననీ, నేను ప్రస్తావించకపోయినా విషయం అందరికీ అర్థమయిపోతుందనీ ఆయన నర్మగర్భంగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత పరిస్థితులు, పరిణామాలను బట్టి బీజేపీనుద్దేశించేనని తెలిసిపోతున్నది. ఈ వ్యాఖ్యల వెనుక నిజా నిజాల మాటెలా ఉన్నా, ఇటీవలి బీజేపీ రాజకీయ వ్యూహాలను చూస్తూ మాత్రం వీటిని తేలిగ్గా తీసిపారేయలేం. వీటికి తోడు శివాజీ మొన్నటి వరకూ బీజేపీలోనే కొనసాగిన వ్యక్తి కావడం, ప్రత్యేకించి తమిళనాడు రాజకీయాల్లో బీజేపీ వ్యవహరిస్తున్న తీరు, ఆంధ్రప్రదేశ్‌ను మరో త్రిపురను చేస్తాం అంటూ బీజేపీ నేతలు చేస్తున్న ప్రకటనలు ఈ వ్యాఖ్యలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. త్రిపురలో ఏం జరిగింది..? వామపక్షేతర పార్టీలనన్నిటినీ మింగేసి బీజేపీ అధికారంలోకొచ్చింది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ పార్టీల బోర్డులు తొలగించి బీజేపీ తన బోర్డును తగిలించేసింది. ఇందుకు పదవులు, పైసలు ఎరవేయడమే గాక సామ దాన భేద దండోపాయాలన్నిటినీ ప్రయోగించింది. సర్పంచ్ స్థాయి నేతల నుండి ఎంపీ, ఎమ్మెల్యే స్థాయి నేతల వరకూ అందరినీ గుండు గుత్తగా లోబరుచుకుంది. గత కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థులే బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేశారు. దానికి తోడు డబ్బులు, రాజకీయ కుట్రలతో మొత్తానికి 1.54 శాతం ఓటింగ్ మాత్రమే ఉన్న బీజేపీ, అసలు సంస్థాగత నిర్మాణమే లేని బీజేపీ త్రిపురలో ఏకంగా అధికార పార్టీగా అవతరించింది. ఇప్పుడు ఇదే ప్రయోగాన్ని దక్షిణాదిలో ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి కొంచెం అటూ ఇటూగా అమలు చేయ చూస్తోందా..!? ప్రలోభాలతో పాటు ప్రత్యర్థి పార్టీ నేతల ఆర్థిక మూలాలను దెబ్బతీయడం, అన్ని వైపుల నుండి వారిని చక్రబంధంలో ఇరికించి లొంగదీసుకుని తమలో కలిపేసుకోవడం, లేదా ఆ పార్టీలను నిర్వీర్యం చేయడమే ఈ "ఆపరేషన్ ద్రవిడ" వెనుకున్న వ్యూహమా..!? ఇదే నిజమైతే భారత ప్రజాస్వామ్యానికి ఇంతకంటే ప్రమాదమేముంటుంది..!?

మాధ్యమాల మాయాజాలం

ప్రపంచవ్యాప్తంగా 220 కోట్లమంది క్రియాశీల వినియోగదారులతో వెలిగిపోతూ ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చేసిన ఫేస్‌బుక్‌పై మరోసారి నీలినీడలు కమ్ముకు న్నాయి. ఆ సామాజిక మాధ్యమంలో ఉన్న వినియోగదారుల వివరాలు, వారి ఇష్టా యిష్టాలు సంతలో సరుకులా మారాయని... బ్రిటన్ కేంద్రంగా పనిచేస్తున్న కేంబ్రిడ్జ్ అనలిటికా (సీఏ) సంస్థ వాటిని ఎడాపెడా ఉపయోగించుకున్నదని, పలు దేశాల్లోని రాజకీయ పక్షాలకు ఎన్నికల్లో వాటి ఆధారంగానే వ్యూహాలు రూపొందించిందని తాజాగా బయటపడింది. అంతేకాదు... మన దేశంలోని పార్టీలు కూడా ఆ మాదిరి సేవలను పొందుతున్నాయని సీఏకు భారతీయ భాగస్వామిగా ఉన్న ఒవలెనొ బిజి నెస్ ఇంటెలిజెన్స్ (ఓబీఐ) తన వెబ్‌సైట్లో ప్రకటించింది. ప్రధాన రాజకీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, జేడీ(యూ) తమ క్లయింట్‌లుగా ఉన్నాయని తెలిపింది. మన దేశంలో ఫేస్‌బుక్ వినియోగదారులు అమెరికాతో పోల్చినా ఎక్కువే. ఇక్కడ 24 కోట్లకుపైగా క్రియాశీల వినియోగదారులున్నారు. కనుక ఎలాంటి అవాంఛనీయ పోకడలకు ఆస్కారమిచ్చినా వాటి పర్యవసానాలు ప్రమాదకరంగా మారతాయి.

ప్రజాస్వామ్యంలో ఎన్నికలనేవి అత్యంత కీలకమైనవి. ఎన్నికల ద్వారా ఓటర్లు తమ అభీష్టాన్ని వ్యక్తం చేస్తారని, ఆ రకంగా తమ భవిష్యత్తును తామే ఉమ్మడిగా నిర్దే శించుకుంటారని అంటారు. ఈ ప్రక్రియను ఏమార్చడానికి, ఇందులో కుల మత ప్రమేయాలనూ, ధన ప్రభావాన్ని జొప్పించి లాభపడటానికి చాన్నాళ్లుగా ప్రయ త్నాలు సాగుతున్నాయి. కానీ ఆ ఓటర్లను వారి వారి వయసులరీత్యా, వారి అలవాట్లరీత్యా, వారి ఇష్టాయిష్టాలరీత్యా వర్గీకరించి సమాజంలో ఏ వర్గం ఏం కోరుకుంటున్నదో ఆనుపానులు తెలుసుకోవడంతోపాటు వారిని ప్రభావితం చేసేలా తప్పుడు




సమాచారాన్ని వెదజల్లి ఓట్లు గుంజుకునే ప్రయత్నాలు ఈమధ్య కాలంలో ప్రారంభమయ్యాయి. కుల, మత, ధన ప్రభావాలైతే నేరుగా తెలిసిపోతాయి. అలాంటి తప్పుడు పనులపై చట్టం దృష్టి పడుతుంది. చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుంది. దొరికితే అభాసుపాలవుతామన్న భయం పార్టీల్లో ఎంతో కొంతైనా ఉంటుంది. పైగా చాలామంది ఈ ప్రలోభాలకు దూరంగా ఉంటారు. తమ విచక్షణా జ్ఞానాన్ని ఉపయోగిస్తారు. కనుకనే మన ప్రజాస్వామ్య వ్యవస్థ కనీసం ఈ మాదిరిగా అయినా మిగిలింది. కానీ సామాజిక మాధ్యమాల ద్వారా మాయ చేసే వారికి ఈ బాదరబందీ ఉండదు. ఓటర్లు తప్పుడు సమాచారం ప్రభావంతో తమ ఇష్టాలను మలుచుకుంటారు. నిర్ణయాలు తీసుకుంటారు. కనీ సం తాము మాయలో పడ్డామని గ్రహించే ఎరుక కూడా వారికుండదు. అంతా తెలుసుకునేసరికి ఏమీ మిగ లదు. అమెరికా పౌరులు అనుభవపూర్వకంగా ఆ సంగతి ఇప్పుడిప్పుడు గ్రహిస్తున్నారు. 2016 అధ్యక్ష ఎన్నికల్లో సీఏ సంస్థ డోనాల్డ్ ట్రంప్ కోసం ఎన్ని మాయలు చేసిందీ ఇప్పటికే కొంత బయటపడింది. ఆ విషయంలో అక్కడ దర్యాప్తు సాగుతోంది. అమెరికా ఎన్నికలు మాత్రమే కాదు... యూరప్ యూనియన్ (ఈయూ) నుంచి బయటికి రావాలని బ్రిటన్ పౌరులు దృఢంగా నిర్ణయించుకునేలా చేసింది కూడా సీఏ సంస్థే. పలు యూరప్ దేశాల్లోనూ దీని లీలలు బయటపడుతున్నాయి. బ్రెగ్జిట్ వ్యవహారంలో సీఏ పాత్రపై బ్రిటన్ విచారణ చేయిస్తోంది.

సామాజిక మాధ్యమాలవల్ల భావ వ్యక్తీకరణ విస్తృతి పెరిగింది. సామాన్యులు సైతం క్రియాశీలంగా వ్యవహరించేందుకు అవి వేదికలయ్యాయి. ఏ మూల ఏ అన్యాయం జరిగినా అది క్షణాల్లో సామాజిక మాధ్యమాలకెక్కుతోంది. ప్రభుత్వాల కది కంటగింపుగా మారింది. ఏదో ఒక చర్య తీసుకున్నట్టు కనిపించడానికి అవి తాపత్రయపడుతున్నాయి. అయితే ఇదే సమయంలో సీఏ లాంటి సంస్థలు సైతం తమ దొంగ వ్యవహారాలను చడీచప్పుడు లేకుండా కానిచ్చేందుకు ఆ మాధ్యమాలను దుర్వినియోగం చేస్తున్నాయి. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను భ్రష్టు పట్టిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఒక పార్టీకి 'సమ్మతి'ని లేదా 'అసమ్మతి'ని సృష్టిస్తున్నాయి. ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలు తమలో చేరేవారికి కొన్ని ప్రశ్నలేసి జవాబులు రాబట్టి, వారి నుంచి కొన్ని అంశాలపై ఆమోదం తీసుకుని వినియోగదారులుగా చేర్చుకుంటాయి. ఇలా ఆమోదం ఇవ్వడం ద్వారా తామేం చేస్తు న్నామో, అది దేనికి దారితీస్తుందో వినియోగదారులు గ్రహించలేక పోతున్నారు. ఆ మాధ్యమాల చేతుల్లో తెలియకుండానే మర మనుషులుగా మారుతున్నారు. సామా జిక మాధ్యమాలు రూపొందించే ఉపకరణాలు, అవి సేకరించే డేటా పౌరులపైనా, వారి ద్వారా మొత్తంగా ప్రజాస్వామ్యంపైనా ఎంతటి ప్రభావం చూపుతున్నాయో తెలుసుకుంటే ఆశ్చర్యం కలుగుతుంది. డేటా చౌర్యాన్ని నిరోధించడానికి, విని యోగదారుల వ్యక్తిగత విషయాలు బయటకు పోకుండా ఉండటానికి రకరకాల ఫిల్టర్‌లను అందుబాటులోకి తెచ్చామని ఫేస్‌బుక్ చెబుతున్నా వాటిని నిరర్ధకం చేసే ఉపకరణాలు కూడా ఆ వెంటనే తయారవుతున్నాయి.

సీఏ సంస్థ సీఈఓ అలెగ్జాండర్ నిక్స్ ఒక స్టింగ్ ఆపరేషన్‌లో దొరికిపోవడంతో ఇదంతా బట్టబయలైంది. ఆ సంగతలా ఉంచి ప్రజాస్వామ్యాన్ని 'కరి మింగిన వెల గపండు' మాదిరిగా మార్చే ఇలాంటి అనైతిక సంస్థల ప్రాపకాన్ని పొందడానికి ప్రధాన రాజకీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్‌లు వెంపర్లాడాయన్న వార్తలు దిగ్భ్రాంతి కలిగిస్తాయి. ఓటర్లను స్వీయ ఆలోచనల్లేని వ్యక్తులుగా, మరమనుషులుగా మార్చి పబ్బం గడుపుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిం చినా, ఒక ప్రైవేటు సంస్థ ప్రయత్నించినా ఆ చర్య ప్రజాస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేయడమే అవుతుంది. ఈ మాధ్యమాల మాయలో తాము పడకుండా ఉంటే, జాగ్రత్తగా వ్యవహరిస్తే అది తమకూ, ప్రజాస్వామ్యానికి కూడా క్షేమదాయకమని మన పాలకులు, ప్రధాన రాజకీయ పక్షాలు తెలుసుకోవాలి.

బుద్ధుని ఉపదేశాలు

బుద్ధుడు సందేశాలు



బుద్ధుడు శిష్యులకు ఇలా ఉపదేశించాడు. లోకంలో మూడు విషయాలు గోప్యంగా ఉంటాయి. ప్రేమ వ్యవహారాలు, పురోహితుల విజ్ఞానం, ధర్మాత్రిక్రమణలు, ఇవి ఎప్పు డూ రహస్యంగా ఉంచుతారు. స్త్రీలు తమ ప్రణయ సంబంధాలను వెల్లడి కాకుండా దాచి ఉంచుతారు. అలాగే పురోహితులు కూడా తమకు తెలిసిన ప్రత్యేక విద్యలను తమ వద్దనే ఉంచుకొని, ఇతరులకు తెలియనీయరు. సత్య మార్గాన్ని విడిచి సంచరించేవారు తమ తప్పుడు పనులు లోకానికి తెలియకుండా రహస్యంగా ఉంచుతారు. మూడు వస్తువులు దాచి పెట్టడానికి సాధ్యంకానివి, లోకంలో ప్రకాశించేవి ఉన్నాయి. ఆ మూడు ఏమిటో తెలుసుకోండి. చంద్రుని వెన్నెలని దాచిపెట్ట లేము. అది ప్రపంచాన్ని ప్రకాశింపజేస్తుంది. సూర్యరశ్మి సర్వ ప్రపంచాన్ని వెలిగిస్తుంది. దాన్ని రసహ్యంగా ఉంచలేము. అలాగే తథాగతుడు బోధించిన సత్యం లోకాన్ని వెలుగుతో నింపుతుంది. దాన్ని గోప్యంగా ఉంచడం సాధ్యం కాదు. ఈ మూడు వస్తువులూ లోకాన్ని తమ కాంతిచేత ప్రకాశింపజేస్తాయి. వాటి విషయంలో రహస్యమేమీ లేదు. మరొకసారి బుద్ధుడు ఇలా చెప్పాడు. స్నేహితులారా! పాపం అంటే ఏమిటి? చంపడం పాపం, దొంగతనం పాపం, కామోద్రేకానికి లొంగి పోవడం పాపం, అబద్ధమాడటం పాపం, అపనిందలు వేయడం, తిట్టడం, ఇతరుల గురించి ఊసులాడటం, ఇవన్నీ పాపాలే. అలాగే అసూయాద్వేషాలు పాపమే. సత్యం కాని సిద్ధాంతాలు పట్టుకొని ప్రాకులాడటం కూడా పాపమే. ఇవన్నీ దుష్టమైనవే.

స్నేహితులారా! పాపానికి మూలం ఏమిటి? కోరిక పాపానికి మూలం. ద్వేషం పాపానికి మూలం. భ్రమ పాపానికి మూలం. ఇవి పాపానికి హేతువులు.

ఇక పుణ్యమంటే ఏమిటి? చంపకపోవడం, దొంగతనం చేయక పోవడం కామానికి దాసుడు కాకపోవడం, నిందలు వేయకపోవడం, క్రూరత్వం లేకపోవడం, ఇతరులను గురించి ఊసులాడక పోవడం, ఈర్ష్యాద్వేషాలు, అబద్దాలు వదిలి వేయడం పుణ్యకార్యాలే. సత్యానికి విధేయత్వం పుణ్యం. ఇవన్నీ మంచివే. మిత్రులారా! పుణ్యానికి మూలం ఏమిటి? కోరిక లేకపోవడం పుణ్యానికి మూలం. ద్వేషం లేకపోవడం పుణ్యానికి ఆధారం. భ్రమేలక పోవడం పుణ్యానికి హేతువు. ఇవే పుణ్యానికి మూలమైనవి.

దిన ఫలాలు

ఆదివారం -25-3-2018

మేషం : చేపట్టిన కార్యక్రమాల్లో శ్రమ తప్ప ఫలితం అంతగా ఉండదు. ముఖ్యమైన వ్యవహారాలలో జీవితభాగస్వామి సల హాలు తీసుకుంటారు. ఆర్థికపరిస్థితి కొంత మెరుగుపడుతుంది.

వృషభం: చేపట్టిన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. బంధువుల నుంచి కీలక సమాచారం అందుతుంది. విద్యార్థులు ఆసక్తి చూపుతారు.

మిథునం: కొంత వరకు రుణ విముక్తి పొందుతారు. సంఘంలో గౌరం పెరుగుతుంది. ప్రముఖులను కలుసుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

కర్కాటకం: విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. దూరప్రాంతాల నుంచి అందిన ఓ సమాచారం కుటుంబంలో సంతోషం నింపుతుంది. సన్మానయోగం ఉంటుంది.

సింహం: వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. దూరప్రయాణాలలో కొత్త మిత్రులు పరిచయమవుతారు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి.

కన్య: సోదరులతో కలిసి సంతోషంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు సమసిపోతాయి. ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. వస్త్రాలను కొనుగోలు చేస్తారు.

తుల: నూతన మిత్రులు పరిచయయంతో కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వృత్తి, వ్యాపారాలలో గణనీయమైన అభివృద్ధి సాధిస్తారు. ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారు.

వృశ్చికం: కుటుంబసభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. దీర్ఘకాలిక సమస్యల నుంచి బయటపడటతో ఊరట కలుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల సమసిపోతాయి.


ధనస్సు: బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. సంఘంలో ఆదరణ లభిస్తుంది. అరుదైన ఆహ్వానాలు అందుతాయి. కీలక వ్యవహారాలలో స్వంత నిర్ణయాలే శ్రేయస్కరం.

మకరం: ఉద్యోగాలలో స్వల్ప మార్పులు ఉంటాయి. వివాదాలకు దూరంగా ఉండడం అన్నివిధాలా మంచిది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

కుంభం: ప్రయాణాలు లాభసాటిగా ఉంటాయి. బంధువుల నుంచి విలువైన సమాచారం అందుతుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. సేవాకార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు.

మీనం: చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. చిన్ననాటి మిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

మొటిమల పరిష్కారం ఇలా..



మొటిమలు కేవలం ఆడవారికే కాదు, మగవారికీ వస్తాయి. అయితే కొందరిలో ఇవి చాలా తక్కువగా వస్తాయి. వచ్చిన వెంటనే కొద్ది రోజులకు మాయమ వుతాయి. ఇక మళ్లీ తిరిగి రావు. కానీ కొందరి ముఖాల్లో మాత్రం అవి నిరంతరంగా ఏర్పడుతూనే ఉంటాయి. ఈ క్రమంలో అలా ఏర్పడే మొటిమలను తొలగించుకోవడం కోసం అనేక మంది రక రకాల పద్ధతులను ఆశ్రయిస్తుంటారు. అయితే అలాంటి వారు కింద ఇచ్చిన పలు సూచనలు పాటిస్తే దాంతో మొటి మలను ఎఫెక్టివ్‌గా తొలగించుకునేందుకు వీలుం టుంది. ఆ సూచనలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

బెంజైల్ పెరాక్సైడ్..

దీన్ని ప్రపంచ వ్యాప్తంగా అనేక సౌందర్య సాధన ఉత్పత్తుల్లో వాడుతున్నారు. ఇందులో యాంటీ సెప్టిక్ గుణాలు ఉండడం వల్ల చర్మానికి మేలు చేస్తుంది. ఇందులోని పెరాక్సైడ్ బాక్టీరియా క్రిములను చంపడమే కాదు, చర్మం సురక్షితంగా ఉండేలా చేస్తుంది. బెంజో యిక్ యాసిడ్ క్రిములకు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పనిచేస్తుంది. అందువల్ల చర్మంపై ఉన్న మొటిమలు ఇట్టే తొలగిపోతాయి.

టీ ట్రీ ఆయిల్...

టీ ట్రీ ఆయిల్‌ను నిత్యం మొటిమలపై రాస్తుంటే దాంతో కొద్ది రోజుల్లో మొటిమలు పోయి ముఖం కాంతి వంతంగా మారుతుంది. అయితే దీనికి కొంత ఎక్కువ సమయం పడుతుంది. కానీ ఫలితాలు చాలా బాగుంటాయి. టీ ట్రీ ఆయిల్‌లో బాక్టీరియాలను నాశనం చేసే గుణాలు మెండుగా ఉన్నాయి.

యాపిల్ సైడర్ వెనిగర్... ఒక భాగం యాపిల్ సైడర్ వెనిగర్‌కు 3 భాగాల నీరు కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. దీన్ని రాత్రి పూట పడుకునే ముందు మొటిమలపై అప్లై చేయాలి. ఉద యాన్నే కడిగాక, ముఖానికి మాయిశ్చరైజర్ రాసు కోవాలి.

ఇలా రోజూ చేస్తుంటే మొటి మలు పోయి ముఖం కాంతివంతంగా మారుతుంది.

తేనె, దాల్చిన చెక్క.. రెండు టేబుల్ స్పూన్ల తేనె, ఒక టీస్పూన్ దాల్చిన చెక్క పొడిని తీసుకుని రెండింటినీ బాగా కలపాలి. అనంతరం ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి 10-15 నిమిషాలు ఆగాక కడిగేయాలి. ఇలా తరచూ చేస్తున్నా మొటిమలు పోతాయి.

చరిత్రలో మార్చి-25

శని గ్రహ ఉపగ్రహం టైటాన్

1655 : శని గ్రహం యొక్క అతిపెద్ద ఉపగ్రహం అయిన టైటాన్ ను క్రిస్టియాన్ హైగెన్స్ కనుగొన్నాడు.

1914 : అమెరికా వ్యవసాయ శాస్త్రవేత్త నార్మన్ బోర్లాగ్జననం.

1927 : పాండిచ్చేరి రాష్ట్రానికి 13 వ ముఖ్యమంత్రి పి.షణ్ముగం జననం.(మరణం.2013)

1983 : ప్రముఖ పాత్రికేయుడు మణికొండ చలపతిరావు మరణం.

1992 : మిర్ అంతరిక్ష కేంద్రములో 10 నెలలు గడిపిన ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త సెర్జీ క్రికాలేవ్ భూమి పైకి చేరారు.

2008 : పాకిస్థాన్ కొత్త ప్రధానమంత్రిగా సయ్యద్ యూసఫ్ రజా గిలానీ ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టాడు.

మానికొండ చలపతిరావు (1908 -1983) సుప్రసిద్ధ పత్రికా రచయిత, సంపాదకుడు, గ్రంథకర్త, సాహితీవేత్త, మానవతా వాది. వీరు 1908 సంవత్సరంలో విశాఖపట్నంలో జన్మించారు. ఎం.ఏ., బి.ఎల్. పట్టాలను పొంది కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు. వీరు విశాఖపట్నంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన "ఎథేనియం" అనే పేరుతో సాహిత్య సాంస్కృతిక సంస్థను నెలకొల్పి తాను కార్యదర్శిగా పనిచేశారు. తర్వాత "పీపుల్స్ వాయిస్", "వీక్ ఎండ్" మరియు "హిందూస్థాన్ టైమ్స్" పత్రికలలో వేర్వేరు కాలాలలో సహాయ సంపాదకులుగా పనిచేశారు.

జవహర్‌లాల్ నెహ్రూ 1938 లో లక్నో నుండి ప్రారంభించిన "నేషనల్ హెరాల్డ్" దినపత్రికకు వీరిని సహాయ సంపాద కునిగా నియమించారు. తర్వాత అదే పత్రికకు సంపాదకులుగా 1946 నుండి 1978 వరకు కొనసాగి నెహ్రూకు సన్నిహిత మిత్రుడై భారతదేశంలోని ప్రముఖ పత్రికా సంపాదకులుగా పేరుపొందారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అనే సంస్థను వ్యవస్థీకరించి దానికి మొదటి అధ్యక్షులై ఆ సంస్థను 1950 నుండి 1955 వరకు ట్రేడ్ యూనియన్ పద్ధతిలో నడిపి దేశంలోని పత్రికా రచయితలకు మేలైన స్థితిగతులను కల్పించడానికి ఎంతగానో పాటుపడ్డారు.

భారతదేశ ప్రభుత్వం ప్రెస్ కమిషన్ ఏర్పాటుచేయడానికి వీరే ప్రధాన కారకులు. వీరు ఐక్యరాజ్య సమితికి చెందిన యునెస్కో సంస్థకు భారతదేశ ప్రతినిధిగా వ్యవహరించారు. వీరు జవహర్ లాల్ నెహ్రూ మరియు గోవింద వల్లభ పంత్ ల జీవిత్రచరిత్రలను ఆంగ్లంలో రచించారు. ది ప్రెస్ ఇన్ ఇండియా అనేది వీరి ప్రసిద్ధిచెందిన గ్రంథం. వీరు 1983 మార్చి 25 తేదీన అకస్మాత్తుగా పరమపదించారు.

శ్రీవేంకటేశ్వర వైభవము

నియమ పూర్వకముగా ఈ స్వామిపుష్కరిణీ స్నానమాచరించిన మానవులు ఇరువదియెనిమిది విధములగు తామిస అంధతామిస్రాది నరకములతో సంబంధములేని వారలగుటయేకాక అశ్వమేధఫలమును, తులాపురుషదాన ఫలమును, గోసహస్రదాన ఫలమును, బ్రహ్మజ్ఞానమును ప్రజ్ఞాపాటవమును, యశసంపదను, లక్ష్మీవైభవమును, వైరాగ్యమును, ధర్మబుద్ధిని, మనశ్శుద్ధిని మొదలగు సుఫలములను, చతుర్విధ పురుషార్థములను సంకల్ప నియమానుగుణముగా బడయ గలరు అనియు చెప్పుచున్నది.

(మరియు) స్కందపురాణము:

పూర్వకాలమున మహర్షి శాపగ్రస్తుడైన అభిమన్యు కుమారుడగు పరీక్షిత్తు రాజుజ తక్షక దష్టుడై ఏడవ దినమున మరణించెదవు" అను ఆ శాపమునకు భయపడి గంగా మధ్యమునందు ఏకస్తంభ మండపమును నిర్మించుకొని అచ్చట యుండెను. ఆ రాజును తక్షక మహావిషము వలన రక్షించి ధనమార్జింపదలచిన మహామంత్ర వేత్తయగు కాశ్యపుడను బ్రాహ్మణోత్తముడు ఆ రాజు సమీపమునకు వెళ్ళుచుండ మార్గ మధ్యమునందు తక్షకునితో సమావేశము కలిగెను. వారిరువురు తమ తమ విషయములను తెలుపుకుని తమ తమ బలాబలములను నిర్ణయించుకొనసాగిరి. అప్పుడు తక్షకుడు తన సామర్థ్యమును చూపుటకై యెదుటగల మానవాధిష్టితమైన మహావృక్షమును తన విషజ్వాలలచే భస్మరము కావించెను. మానవుడున్నూ భస్మమాయెను. అంతట మాంత్రికుడగు నా కాశ్యపుడు తన సామర్థ్యమును చూపుటకై మానవునితో సహా భస్మీభూతమైన ఆ మహావృక్షమును తన మంత్రి శక్తిచే మానవునితో సహా ఉజ్జీవింపజేసెను. తక్షకుడు ఆ కాశ్యపుని మహామంత్రశక్తి కచ్చెరునొంది ఓ ద్విజోత్తమా! మహర్షి శాపము రిత్తచేయుట పాడికాదు. నీవు నా విషయముచే మరణించిన రాజును బ్రతికించి యెంత ధనమును ఆ రాజు వలన పొందగలవో, అంతకు రెట్టింపు ధనమును నీకు ఇచ్చెదను. స్వస్థానమునకు వెళ్లుము అని చెప్పి ఆ మూల్యమలగు రత్నముల నివ్వ ధనలుబ్ధుడగు నాకాశ్యపుడు తక్షకుడిచ్చిన రత్నములను తీసుకుని సంతోషముతో స్వస్థానమును చేరెను. తక్షకుడు

పురాణ ఇతిహాసాలు



వెళ్లి మహర్షి శాపమును నెరవేర్చేను. రాజు మరణించెను. ఈ కాశ్యపుడు ధనాశచే విష్ణుభక్తుడైన రాజును బ్రతికింప సమర్థుడై యుండియు బ్రతికింపని కారణముచే మహాజనులు ఈ కాశ్యపుని "పాతకి"యని నిశ్చయించి ఆ కాశ్యపునితో సహాసన శయనాదులను మానివేసిరి. అందులకు ఖిన్నుడైన ఆ కాశ్యపుడు, తన గురువుగారగు శాకల్య మహర్షి వద్దకు వెళఖ్లి ప్రణమిల్లి తన యుదంతమునునంతయి చెప్పి ఈ మహా పాతకమును తొలగించి రక్షింపుమని కోరెను.

త్రికాలజ్ఞుడగు నా శాకల్య మహర్షి"ఓ కాశ్యపా! నీవు రక్షణ సమర్థుడవై యుండియు రక్షింపని కారణముచేత విష్ణు భక్తుడైన ఆ రాజు మృతిచెందెను. అందుచే నీకు పాతకము సంభవించినది.

ఈ పాతకము తొలగు ఉపాయము శ్రీ వేంకటాద్రియందు మహా పవిత్రమగు స్వామి పుష్కరిణి తీర్థము కలదు. అచ్చటకు నీవు వెళ్లి ఆ తీర్థమునందు నియమపూర్వముగా స్నామాచరించి భగవద్దర్శనము చేయుము. నీకీ పాతకుము తొలగగలదు. మరియొక విధముగా తొలగనేరదు". అని చెప్పెను. అందులకి కాశ్యపుడు సంతసించి శ్రీ వేంకటాద్రికి వచ్చి అచ్చటగల శ్రీ స్వామి పుష్కరిణియందు నియమ పూర్వకముగా స్నామాచరించి భగవద్దర్శనము చేసి మహాపాతకమును తొలగించుకొనెను. ద్విజోత్తములచే మహా పవిత్రతముడుగా కొనియాడబడెను.

స్కందపురాణము: మహర్షికులశేఖరుడగు శ్రీ వేద వ్యాసులవారు "యే జలాశయ మంద్దైనను" " స్వామి తీర్థం, సామి తీర్థం, స్వామి తీర్థం" అని ముమ్మారు పఠించి స్వామితీర్థమును స్మరించి స్వామితీర్థ భావనచే స్నానము చేసినంతమాత్రముచేతనే మానవులకు సర్వతీర్థరాజమగు శ్రీ స్వామిపుష్కరిణీతీర్థము, సకలవాంఛితములను ప్రసాదించుటయేగాక పుణ్య తీర్థస్నాన పరమఫలమగు బ్రహ్మపదమును కూడా ప్రసాదించు చున్నది" అని శ్రీ స్వామి పుష్కరిణీ పుణ్యతీర్థముయొక్క మహత్తరశక్తిని మహావైభవమును చాటుచున్నారు.

బ్రహ్మపురాణము: పూర్వమునందు సరస్వతీదేవి గంగాది సర్వతీర్థములకంటె గౌరవమును పొందవలెనను కోరికచేత బ్రహ్మావర్తము అను దేశము నందు సరస్వతీనదిగా ప్రవహించియూ కారణాన్తరముచే శాపగ్రస్తురాలై గంగాదినందుల కంటే అధిక గౌరవమును పొందలేకపోయెను.

26న మండల కాంగ్రెస్ సమావేశం

కొయ్యూరు, న్యూస్‌లీడర్:
ఈ నెల 26 సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ అతిథి గృహంలో మండల కాంగ్రెస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అప్పన వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఏఐసీసీ సభ్యునిగా ఇటీవల నియమితులు కాబడిన మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షులు పసుపులేటి బాలరాజుని సమావేశంలో ప్రత్యేకంగా సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్‌పార్టీ నేతలు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

పార్లమెంటులో సభను పదే పదే
వాయిదావేయడం రాజ్యాంగ విరుద్ధం
మాజీ మంత్రి దాడి వీరభద్రరావు


అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పార్లమెంటు చరిత్రలో అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనను పరిగణలోకి తీసుకోకుండా సభను పదే పదే ఆరురోజులపాటు వాయిదా వేయడం రాజ్యాంగ విరుద్ధమని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. విలేకరులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఐడిఎంకే, టీఆర్ఎస్ పార్టీల డిమాండ్లను సభ ప్రారంభంలోనే సభలోకితెచ్చి సభ జరగకుండా చేయడంవెనుక కేంద్ర ప్రభుత్వం పాత్ర స్పష్టంగా కనిపిస్తుందన్నారు. టీడీపీ, వైసీపీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం చర్చకు రాకుండా చూడదానికి మాత్రమే ఆ రెండు పార్టీలను ఉపయోగించుకున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కనీసం రాబోయే మంగళవారం అయిన సభా కార్యక్రమాలకు అడ్డు తగిలిన పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఆ చిత్తశుద్ధి లేకపోతే స్పీకరైనసరే సభ్యులను సస్పెండ్ చేయదానికి తీర్మానాన్ని ప్రతిపాదించమని ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిని ఆదేశించవచ్చున్నారు. ఆ విధంగా ఆదేశాలిచ్చి సభను జరిపి అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు తీసుకురావాలన్నారు. కేంద్ర ప్రభుత్వంకు తెలుగు ప్రజలమీద ద్వేషమో, చంద్రబాబుపై ద్వేషమో ప్రకటించాలన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇచ్చినట్లయితే ఈ రాష్ట్ర ప్రభుత్వం నడుపుతున్న చంద్రబాబుకు లబ్ధి చేకూరుతుందనే అభిప్రాయంతోనే మోదీ హామీలను నెరవేర్చడంలేదనే అభిప్రాయం వ్యక్తం అవుతుందన్నారు. టీడీపీ ఎన్డీఏ నుంచి బయటకు వచ్చిన నేపథ్యంలో ఈ రాష్ట్రానికి ఎటువంటి సాయం అందించిన అది బీజేపీ ఖాతాలోకి వెళుతుందన్నారు. ప్రత్యేకహోదాను ఈశాన్య రాష్ట్రాలలో ఇప్పటికే కొనసాగిస్తున్నప్పటికీ ఏపీ విషయంలో ఎందుకు వెనుకంజ వేస్తున్నారన్నారు. ఆర్థిక సంఘంగానీ, నీతిఆయోగ్‌గానీ ఈ విషయంలో అడ్డుపడదానికి ఏ విధమైన అధికారాలులేవని కేంద్రం తలచుకుంటే ఐదు నిముషాల్లో ఉత్తర్వులు జారీ చేయవచ్చున్నారు. ఉత్తరప్రదేశ్‌ను నాలుగు రాష్ట్రాలుగా విభజించేందుకు మూడు తీర్మానాలు చేసిందని అయినా దానిని విభజించలేదన్నారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు బీజేపీ అనుకూలమని చెప్పినప్పటికీ వచ్చి నాలుగేళ్లు అయిన ఉత్తరభారతంలో పెద్ద రాష్ట్రాలను ఎందుకు విభజించలేదో తెలపాలన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి దాడి

ఉత్తరభారత రాష్ట్రాలు బలంగా ఉండేందుకు, దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచేందుకే జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీల సిద్ధాంతంగా కనిపిస్తుందన్నారు. విభజన చట్టం అమలు చేయకపోవడంవల్ల ఏపీకి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రైల్వేజోన్‌ను ఏ కమిటీ నివేదిక అవసరంలేకుండా గతంలో భారత ప్రధాని వాజ్‌పేయి నాలుగు కొత్తజోన్లు ఏర్పాటు చేశారని అప్పుడు నివేదికల అవసరం ఏమైందన్నారు. ప్రభుత్వం నియమించిన కమిటీలు ప్రభుత్వం కంటే గొప్పవని కేంద్ర మంత్రులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇది కేవలం రాజకీయ నిర్ణయంగానే ఉందన్నారు. ఒడిస్సా పార్లమెంటు సభ్యులుకూడా విశాఖకు రైల్వేజోన్ ఇస్తే అడ్డుపడబోమని ప్రకటించారన్నారు. అలాగే హైకోర్టును రాజధానిలో ఏర్పాటు చేసినప్పటికీ దాని బెంచ్‌లు విశాఖపట్నం, కర్నూలులో ఏర్పాటు చేయదానికి కేంద్రం ఎందుకు విముఖత చూపిస్తుందో అర్థం కావడంలేదన్నారు. విభజన చట్టంలోని హామీలన్నీ అమలు జరుపుతూ పోలవరం ప్రాజెక్టుకు భూ సేకరణ, పునరావాస ఖర్చులతో సైతం మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రజలు సెంటిమెంట్‌తో పోరాడడంలేదని తెలుగువారి హక్కుగా భావించే పోరాడుతున్నారన్నారు. ఇప్పటికే నష్టపోయిన తెలుగుజాతిని రెచ్చగొట్టవద్దని కేంద్రాన్ని కోరుతున్నామన్నారు. సీపీఎం నాయకుడు ఎ.బాలకృష్ణ మాట్లాడుతూ బీజేపీ పార్లమెంటులో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందన్నారు. తక్షణమే విభజన చట్టంలోని హామీలను నెరవేర్చకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సీతారాముల కళ్యాణానికి
ఘనంగా ఏర్పాట్లు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
పట్టణంలోని గవరపాలెం శ్రీ పెదరామస్వామి ఆలయం శ్రీసీతారామ చంద్రులు కళ్యాణ మహోత్సవం ఆదివారం ఉదయం 11.30 నిముషాలకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్షులు, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, కార్యదర్శి కొణతాల సత్యనారాయణ, కొణతాల గోపీ కృష్ణ, మళ్ల రాజు తెలిపారు. ఆదివారం ఉదయం 6.30 నిముషాల నుంచి శ్రీసీతారాములవారికి పంచామృతాలతో అభిషేక మహోత్సవం, అలంకరణ, అర్చన కార్యక్రమాలతో ప్రారంభించబడునని తెలిపారు. అదే రోజు సాయంత్రం 6.30 నిముషాలకు కొణతాల సోమేశ్వరరావు భక్త బృందంచే భక్తి సుధా, భక్తి గీతాలు, 26 సోమవారం సాయంత్రం 6.30 నిముషాలకు శ్రీ పెదరామ కళా తరంగిణి (ధనలక్ష్మి), లక్ష్మీ గణపతి కోలాట బృందం వారిచే కోలాటం, అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని అనకాపల్లి బృందంవారిచే శ్రీరామదాసు సంకీర్తన గోష్టిగానం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో దాడి వీరభద్రరావు, పద్మావతి దంపతులు పాల్గొంటారని సత్యనారాయణ, రాజా, గోపీలు తెలిపారు.




పసుపు దంచుతున్న దృశ్యం

నీలకంఠరావు వీధి రామాలయంలో...
గవరపాలెం నీలకంఠరావువీధి శ్రీఆదిబేతాళ సీతారాముల ఆలయం శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా శనివారం ఉదయం ఆలయం వద్ద మహిళలు భక్తి శ్రద్ధలతో పసుపు ముహూర్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు దేవీ ఉపవాసకులు కందుకూరి సూర్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సూరిశెట్టి భానోజీరావు, జయశ్రీ దంపతులు, సరిసా కిరణ్‌కుమార్, మహా తులసీ దంపతులు కళ్యాణకర్తలుగా పాల్గొంటారని ఆలయ నిర్వాహకులు సూరిశెట్టి రమణ అప్పారావు తెలిపారు. 26 ఉదయం పది గంటలకు సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించేందుకు దైవజ్ఞులు నిర్ణయించినట్లు తెలిపారు.

ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలి
పరుచూరి భాస్కరరావు

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతూ పరుచూరి భాస్కరరావు ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో భాస్కరరావు మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధనకు ప్రక్క రాష్ట్రాల వారు సాధించుకున్న విధానాన్ని బట్టి మనం కూడా ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. దానిలో ఒక ఉదాహరణ జల్లుకట్టు అని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యేలు తెలంగాణా రాష్ట్రంలో తమ పదవులు రాజీనామాలు చేసి సైతం రెండు దఫాల రాజీనామాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నారని, అన్ని పార్టీలకు అతీతంగా పోరాడాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఆంధ్రుల మనోగతానికి సంబంధించి ప్రత్యేక హోదా కోరుతూ స్థానిక ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. నెహ్రూచౌక్ జంక్షన్ వద్ద మానవహారాన్ని ఏర్పాటు చేసి అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ అత్యున్నతమైనదని దేశ పౌరులకు రక్షణ భరోసా ఇవ్వవలసిన పార్లమెంట్‌లోనే తెలుగు రాష్ట్రాన్ని విడగొట్టారని, విభజనలోనే అసంబద్ధంగా విడగొట్టడంతో పాటు రెవెన్యూలోటుతో పాటు రాజధాని లేకపోవడం వంటి కారణాలు వలన కేంద్రంలో ఉన్న


మాట్లాడుతున్న పరుచూరి భాస్కరరావు

అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక హోదా హామీ ఇచ్చిందన్నారు. దీనిపై బీజేపీ నాయకులు ప్రతిపక్షంగా ఉండి బలంగా ప్రత్యేక హోదా నినాదాన్ని వినిపించారన్నారు. ఆ నమ్మకంతోనే బీజేపీ మద్దతుతో కూడిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. తీరా ఇప్పుడు రాష్ట్రాని బీజేపీ మొండి చెయ్యి చూపించిందన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష సంఘ నాయకులు కడిమిశెట్టి రాంజీ, కోన లక్ష్మణ, పెంటకోట శ్రీనివాసరావు, వేగి త్రినాథ్, కె.సాయి, సూదికొండ మాణిక్యాలరావు, నెట్టిం నాగేశ్వరరావు, గొల్లవిల్లి కోటి, బుజ్జి, పెద్దాడ రమశంకర్, పట్టణంలో గవరపాలెం, గాంధీనగరం, వేల్పులవీధి, మండలంలో పలు గ్రామాల నుంచి తండోపతండోలుగా ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా రోజురోజుకు బలపరిచేందుకు మేము సిద్ధమని భాస్కర్ యువసేన ఆధ్వర్యంలో నినాదాలు చేశారు.

కార్మికులకు గుర్తింపు క్యాంపులు: జోనల్ కమిషనర్ సుభాని



అనకాపల్లి, న్యూస్‌లీడర్: జీవీఎంసీ పరిధిలో 2013 లేదా తదుపరి నుంచి పనిచేయుచున్న మాన్యువల్ స్కావేంజర్లుగా పనిచేసేవారిని గుర్తించేందుకు ఈ నెల 27, 28 తేదీలలో పేర్లను నమోదు చేసుకోబడునని జీవీఎంసీ జోనల్ కమిషనర్ షేక్ సుభాని అన్నారు. శనివారం ఉదయం తన కార్యాలయంలో మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మాన్యువల్ స్కావేంజర్సు వృత్తిలో పనిచేసేవారుంటే వారిని గుర్తించి క్యాంపులను నిర్వహించి అటువంటి వారిని ఆ వృత్తిలో కొనసాగకుండా ఉండేందుకు 31వ తేదీలోపు అధికారులు ఆదేశాలు జారీ చేశారని ఆయన అన్నారు. ఈ వృత్తిలో కొనసాగేవారు శానిటరీ ఇన్‌స్పెక్టర్ - 1 సీహెచ్ నగేష్ ఏఎంసీ కాలనీలో గల తన కార్యాలయంలో దరఖాస్తు ఫారాలను నింపి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9100398526 నంబర్‌ను సంప్రదించాలన్నారు. అదే విధంగా క్యాంపు ఆఫీసు - 2 సర్వ కామదాంబ పార్కు ఎన్.సంతోష్‌కుమార్‌ను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. 8790654006లో నంబర్‌ను సంప్రదించాలన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ - 3 కేవీ రమణమూర్తి, సంతోషిమాత ఆలయం వద్ద గల రైతు బజారులో తన కార్యాలయంలో పేరును నమోదు చేసుకోవాలన్నారు. 9948525288 నంబర్‌ను సంప్రదించాలన్నారు. జీవీఎంసీ కార్యాలయంలో టీపీఆర్వో 9553819500 నంబరు సంప్రదించి పేరును నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. పేర్లు నమోదు చేసుకునేందుకు వెళ్లే స్కావేంజర్సు ఆ వృత్తిలో కొనసాగుతున్నట్లు ఉండే ఏ సర్టిఫికెట్‌తో పాటు పాస్‌పోర్టు సైజు ఫొటో, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పుస్తకాలతో సహా హాజరు నిర్ణీత నమూనాలు సర్వే ఫారం పూర్తి చేసి, పైన తెలిపిన పనులు చేస్తున్నట్లుగా పనులు చేస్తున్న ఇళ్ల చిరునామాలతో సహా స్వయం ధృవపత్రాన్ని దాఖలు చేయాలన్నారు.

పాముకాటుకు బాలుడు మృతి

చోడవరం, న్యూస్‌లీడర్: మండలంలోని ఖండేపల్లి గ్రామానికి చెందిన ఆర్. రాజు(4) పాముకాటుతో శనివారం మృతి చెందాడు. ఉదయం 9 గంటల సమయంలో వారి పశువులపాకవద్ద ఆడుకుంటుండగా పాము కాటు వేసినట్లుగా తండ్రి కన్నబాబు గుర్తించి 108 అంబులెన్స్‌లో చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషమంగా ఉండడంతో ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజు మృతి చెందాడు.

చిట్టియ్యపాలెం బాధితులను ఆదుకుంటాం: ఎంపీ ముత్తంశెట్టి

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: రసాయనిక కర్మాగారంలో పనిచేస్తూ మృతి చెందిన మండలంలోని చిట్టియ్యపాలెం గ్రామానికి చెందిన ముగ్గురు కూలీల కుటుంబాలను, అస్వస్థతకు గురై చికిత్సపొందుతున్న బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎంపీ అవంతీ శ్రీనువాసరావు తెలిపారు. ఫోన్‌లో ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు.పార్లమెంట్ సమావేశాల కారణంగా సకాలంలో బాధితులను పరామర్శించలేకపోయానన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన తన సంతాపాన్ని తెలిపారు.బాధితులకు వైద్యసేవలపై కేజీహెచ్ సూపరింటెండెంట్‌తో మాట్లాడానన్నారు.బాధిత కుటుంబాల పిల్లలకు ఉచితంగా చదువు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే బాధిత కుటుంబాలను తాను స్వయంగా వచ్చి పరామర్శిస్తానని ఎంపీ స్పష్టం చేశారు.

26న సీతారాముల కళ్యాణానికి ఏర్పాట్లు


చూచుకొండలో పెళ్లిరాట వేస్తున్న దృశ్యం


మునగపాక, న్యూస్‌లీడర్: ప్రతీఏటా ఆనవాయితీగా జరిపే శ్రీ సీతారాములవారి కళ్యాణ మహోత్సవం ఈ నెల 26వ తేదీ సోమవారం నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లను చేస్తున్నారు. మండలంలోని సుమారు అన్ని గ్రామాల్లోని రామాలయాల్లోనూ సోమవారం కళ్యాణం జరిపించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే కళ్యాణానికి సంబంధించి స్వామివారి పెళ్లిరాట మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. సోమవారం సీతారాముల కళ్యాణం అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధనలుకూడా ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. రామాలయాలవద్ద ఆరుబయట కళ్యాణం నిర్వహించేందుకు తాటాకు పందిళ్లనుకూడా సిద్ధం చేస్తున్నారు.

విశాఖకు రైల్వేజోన్ కోరుతూ ఆందోళన

తుమ్మపాల(అనకాపల్లి), న్యూస్‌లీడర్:
విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని కోరుతూ జనజాగరణ సమితి ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్‌వద్ద శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జన జాగరణ సమితి అధ్యక్షుడు గేదేల స్వరూప్ మాట్లాడుతూ దేవాలయంగా భావించే పార్లమెంటులో ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాలవాంఛ అయిన విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పి.మోహన్, ఒ.శ్రీకాంత్, ఎం.విజయ్, బి.శంకర్, కె.లోకేష్, కె.మోహన్, జనసేన నియోజకవర్గ నాయకుడు సురభి హరీష్, మంగా ఈశ్వర్, జగదీష్, భాను పవన్, మారిశెట్టి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.


రైల్వేస్టేషన్‌వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

రోడ్డు ప్రమాదంలో బాబూరావు దుర్మరణం
ఎంపీ సోదరుడు మహేష్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న బాబూరావు



కశింకోట, న్యూస్‌లీడర్:
అనకాపల్లి మండలంలోని పిసినికాడవద్ద జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కరణం బాబూరావు(30) దుర్మరణం పొందారు. వివరాలిలా ఉన్నాయి. కశింకోట మండలం చింతలపాలెం గ్రామానికి చెందిన బాబూరావు అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు సోదరుడు ముత్తంశెట్టి మహేష్‌వద్ద గత కొంతకాలంగా కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే బాబూరావు విధి నిర్వహణలో భాగంగా రోజూ మాదిరిగానే అనకాపల్లిలో గల మహేష్ ఇంటికి బైక్‌పై వస్తున్నాడు. అయితే బాబూరావును వెనుక నుంచి లారీ బలంగా ఢీ కొట్టడంతో బాబూరావు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు బాబూరావు మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అలాగే అనకాపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. బాబూరావుకు వివాహం జరిగి రెండేళ్లు అవు తుంది. బాబూరావుకు భార్య, ఒక బాబు ఉన్నారు. బాబురావు మృతితో చింతలపాలెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఇదిలా ఉండగా బాబూరావు మృతదేహాన్ని ఎంపీ సోదరుడు మహేష్, సర్పంచ్‌లు కర్రి దుర్గునాయుడు, మజ్జి సూర్యప్రకాష్, మాజీ జెడ్పీటీసీ పొన్నగంటి నూకరాజు, ఎంపీటీసీ మజ్జి నిరంజన్‌కుమార్, మజ్జి ప్రసాద్, కోన సత్యారావు, జెర్రిపోతుల నూకునాయుడు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

సీతారాములవారి రాట మహోత్సవం



అనకాపల్లి, న్యూస్‌లీడర్:
పట్టణంలోని గవరపాలెం చినరామస్వామి కోవెలలో శ్రీరామనవమిని పురస్కరించుకొని శనివారం ఉదయం 9గంటలకు సీతారాముల వివాహ మహోత్సవ రాటను వేశారు. ఆలయ ధర్మకర్త విల్లూరి జోగినాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 26న జరిగే సీతారాము వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ విల్లూరి పైడారావు తెలిపారు. కార్యక్రమంలో విల్లూరి సూరిబాబు, పీఎస్ అప్పారావు, కొయిలాడ మహలక్ష్మినాయుడు, విల్లూరి రామచంద్రరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

తుమ్మపాలలో... మండలంలోని తుమ్మపాల గ్రామంలో గవరపేటవీధి రామాలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని శనివారం సీతారాముల కళ్యాణ రాట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ మాదేటి అప్పారావు నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాట మహోత్సవం నిర్వహించారు. 26న నిర్వహించే శ్రీరామనవమికి ఘనంగా ఏర్పాటు చేస్తున్నామని, భక్తులు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

యాదగిరి గోవిందకు ఉపాధిని ఏర్పాటు చేస్తా
పైలా ప్రసాదరావు

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఏపీ జన్మభూమి సమన్వయకర్త, పైలా ఫౌండేషన్ అధినేత పైలా ప్రసాదరావు అన్నారు. శనివారం ఉదయం భారత నిర్మాణసేన అధ్యక్షుడు గౌరీపట్టపు మహేష్‌కుమార్ యాదగిరి గోవింద కుటుంబ పరిస్థితిని పైలా వివరించారు. మూడు సంవత్సరాల క్రితం వినాయక నిమజ్జనం జరిగే సమయంలో అలంకరణ చేస్తున్నప్పుడు కుడిచేతికి ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలింది. గోవింద కుడిచేతిని మోచేతి వరకు తొలగించారు. రెండుకాళ్ల వేళ్లను ఐదింటిని తొలగించారు. గోవింద తండ్రి బాలకృష్ణ ప్రైవేట్ జీపు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తల్లి కూలిపనులు చేస్తూ కుటుంబాన్ని పోషణ చేస్తున్నారు. ప్రస్తుతం గోవింద మాడుగుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫైనలియర్ చదువుతున్నాడు. గోవింద పడుతున్న ఇబ్బందులను పైలా ప్రసాదరావుకు తెలియజేయడంతో గోవింద కుటుంబ పరిస్థితి గమనించి తన కంపెనీలో ఉద్యోగం ఇచ్చే ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా పైలా ప్రసాదరావు మాట్లాడుతూ ప్రస్తుతం అగ్రికల్చర్ బీఎస్సీ చదివిన వారికి ఫీల్డ్ అసిస్టెంట్‌గా ముగ్గురికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీతకు వరుడు ఎవరు రాముడు ఎక్కడ అనే వెబ్ సీరియల్‌ను యూట్యూబ్ ద్వారా ప్రచారం చేసే విధంగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భారత నిర్మాణసేన సభ్యులు సీహెచ్ మధు, బత్తుల మూర్తి పాల్గొన్నారు.



ప్రభుత్వం ఇంత వరకు ఎటువంటి ఆర్థిక సహాయం అందించలేదు. మా కుటుంబ పరిస్థితి గమనించి పైలా ప్రసాదరావు తనకు ఉద్యోగం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది.
యాదగిరి, డిగ్రీ విద్యార్థి, మాడుగుల.

72గంటల అఖండ భజన


భజన చేస్తున్న భక్తులు

మాడుగుల, న్యూస్‌లీడర్: మండలంలోని కేజేపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా మూడు రోజులు రాత్రి, పగలు 72 గంటలపాటు మెయిన్ రామాలయంలో కేజేపురం గ్రామానికి చెందిన భక్తులు శ్రీరామనామాన్ని జపిస్తూ అఖండ భజన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కేజేపురం గ్రామ సర్పంచ్ పెంటకోట అప్పారావు మాట్లాడుతూ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు సహాయ, సహకారాలతో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశామని చెప్పారు. ఆదివరం ఉదయం నుంచి ఆలయం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం భారీ అన్నసమారాధన, సాయంత్రం స్వామివారి పల్లకీ ఊరేగింపు, మందు, నేలవేషాలు, తోడపెద్దుల సేవ భారీ ఊరేగింపుతో సారే ఊరేగింపు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ అప్పారావు తెలిపారు. ఈ శ్రీరామనవమి వేడుకలకు భక్తులందరూ తప్పనిసరిగా హాజరై జయప్రదం చేయాలని సర్పంచ్ కోరారు.

కుంచంగిలో టీబీ అవగాహన ర్యాలీ

అనకాపల్లి, న్యూస్‌లీడర్: చైల్డ్ ఫండ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం కుంచంగి గ్రామంలో వరల్డ్ టీబీ డే సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీటీసీ ఉగ్గిన భాస్కరరావు ర్యాలీని ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ పళ్లేల బాబోజి, టీడీపీ నాయకులు పళ్లేల నాగేశ్వరరావు, పోలిన సూర్య జగ్గారావు, ఆశా వర్కర్ నవరా వెంకటలక్ష్మి, గ్రామపెద్దలు ర్యాలీలో పాల్గొని టీబీ వ్యాధి పట్ల అవగాహన కల్పించి కరపత్రాలు పంచారు. టీబీ వ్యాధి 2025 సంవత్సరానికి అంతంకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా ప్రతినిధి బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వరరావుది హత్యే
పోస్టుమార్టంలో నిర్ధారణ
తానే చేశానని ఒప్పుకున్న భార్య


నిందితురాలు వీరలక్ష్మి


ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ఎలమంచిలి పాతవీధిలో ఈ నెల 8వ తేదీన అనుమానాస్పదంగా మృతి చెందిన అతికినశెట్టి నాగేశ్వరరావు (35) హత్య, ఆత్మ హత్యా, సాధారణ మరణమా అనే దానికి పోస్టుమార్టంలో హత్యగా రిపోర్టు రావడంతో స్థానికులు ఊహించినట్లే జరిగింది. ఈ నెల 8వ తేదీన మృతి చెందిన నాగేశ్వరరావు హత్యేనని స్థానికుల కథనం ప్రకారం లీడర్‌లో ఆ రోజే ప్రచురితమైంది. దీన్ని సీఐ విజయనాథ్, రూరల్ ఎస్ఐ రాములు దర్యాప్తు చేస్తుండగా పోస్టుమార్టం పద్చాక లీడర్‌లో వచ్చిన వార్తే నిజమైంది. సీఐ మృతుని భార్య వీరలక్ష్మిని విచారణ చేయగా ఈ హత్య తానే చేసినట్లు ఒప్పుకుంది. తాగివచ్చిన భర్త పీకకి పురుకోస బిగించి బలంగా నోరు ముక్కు మూసివేసినట్లు పోలీసులకు మృతుడు భార్య వీరలక్ష్మి చెప్పి నేరాన్ని ఒప్పుకుందన్నారు. ఆమెను అరెస్ట్ చేసి శుక్రవారం మధ్యాహ్నం కోర్టుకు తరలించారు.

శుద్ధమైన నీటితోనే స్వచ్ఛమైన ఆరోగ్యం



గోపాలపట్నం, న్యూస్‌లీడర్:
గ్రేటర్ విశాఖ 68వ వార్డు ఇందిరానగర్ ప్రాంతంలో ఉన్న కుళాయిల నుంచి వచ్చే నీటిని ప్రాంతీయ ప్రజారోగ్య ప్రయోగశాల నీటి నమూనా సేకరణాధికారులు సేకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మున్సిపాలిటీ, కార్పొరేషన్, జీవీఎంసీ పరిధిలో ఉన్న నీటి కుళాయి లను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు అందజేసి స్వచ్ఛమైన నీరును ప్రజలకందేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రేటర్ పరిధిలో ఉన్న నీరు మంచిగా ఉందన్నారు. జీవీఎంసీ అధికారులు నీటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతోనే మంచి నీరు అందించగలుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పీఎం గౌరీ శంకరరావు, ఎం సురేష్, గోవింద్ పాల్గొన్నారు.

శ్రీ రామాలయ ప్రవేశ ద్వారం ప్రారంభం



ఎస్‌పిడి, న్యూస్‌లీడర్:
స్థానిక గవర తాటిచెట్లపాలెం శ్రీ హనుమాన్ పంచాయతన ఆలయములో శ్రీ రామాలయ ప్రవేశ ద్వారమును ప్రారంభించిన మళ్ల విజయప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. రానున్న శ్రీరామనవమి పురస్క రించుకుని ఆలయంలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ వర్గ సభ్యులు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఆలయ పాలక వర్గ సభ్యులు, కొందరి దాతల సహాయంతో ఆలయ ప్రవేశ ద్వారమును స్టీల్‌తో తయారు చేయబడిన గేట్ తయారు చేసి ప్రవేశ ద్వారమునకు అమర్చామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గౌరీ (గవర) సేవాసంఘం అధ్యక్షుడు మళ్ల గౌరీశంకర్ మాజీ అధ్యక్షుడు బుద్ధా శివాజీ బుద్ధా రమేష్ బాబు మెమోరియల్ కాలేజీ ఛైర్మెన్ ఆళ్ళ నరసింగరావు, శ్రీ పరదేశమ్మ సేవాసంఘం గౌరవ అధ్యక్షుడు ఆళ్ళ శ్రీనివాసరావు, వైసీపీ నగరకార్యదర్శి ఆళ్ళ గోపి, ఆలయ పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువయ్యేందుకే జనమైత్రి

కొయ్యూరు, న్యూస్‌లీడర్:
ప్రజలకు పోలీసులపట్ల ఉన్న అపోహలను వీడి మరింత చేరువయ్యేందుకే జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కొయ్యూరు ఎస్ఐ రుద్మందరావు తెలిపారు. మండలంలోని డౌనూరు పంచాయతీ శివారు కొండ సంత నిమ్మలపాలెం, రొబ్బసింగి గ్రామాలలో జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు పోలీసులతో పాటు ఏపీఎస్‌సీ పోలీసులు, స్థానిక సర్పంచ్ కొండమ్మ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

29న దుకాణాలు బహిరంగ వేలం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జోన్-2 కార్యాలయం ఆశీల్‌మెట్ట, విశాఖపట్నం వద్ద బహిరంగ వేలం నిర్వహించగా, అందులో కొన్ని దుకాణాలు, మార్కెట్లకు పాటలో పాల్గొనుటకు పాటదారులు ఎవరూ ఆసక్తి చూపలేదని జోన్-2 జోనల్‌కమిషనర్ తెలిపారు. దీనికి గాను శివాజీ పార్కు షాపింగ్ కాంప్లెక్స్‌లో షాపు నెం. 1,2,3,4,5, నెహ్రూబజార్ రోడ్డుపక్క అశీల్ (63 షాపులు మినహాయించి) శ్రీనగర్ రోడ్డు పక్క అశీల్, జగ్గారావు బ్రిడ్జ్ పక్క అశీల్, వాల్తేరు వీక్లీ మార్కెట్‌లకు 29న ఉదయం 11 గంటలకు జోన్-2 కార్యాలయం ఆశీల్‌మెట్ట వద్ద బహిరంగ వేలం నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఆసక్తి ఉన్న పాటదారులు బహిరంగ వేలం పాటలో పాల్గొనవలసిందిగా ఆయన ఓ పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

మానవుడిని నడవడిక నేర్పే గ్రంథమే రామాయణం

ఘనంగా శ్రీరామ నవమి నవరాత్రి ఉత్సవాలు



సర్వ మంగళ శాస్త్రిని సత్కరిస్తున్న ట్రస్ట్ సభ్యులు కామేశ్వరమ్మ, తదితరులు


విజయనగరం : సమాజంలో మానవునికి నడవడిక నేర్పే గ్రంథమే రామాయణమని ఆధ్యాత్మికవేత్త, గాయిత్రి విద్యా పరిషత్ అధ్యాపకులు సర్వమంగళ శాస్త్రి అన్నారు. విజయనగరం జిల్లా ఎల్.కోట మండలం శ్రీరాంపురం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీరామ నవమి ఉత్సవాలలో ఆయన కిష్కింధకాండపై ప్రవచం చేశారు. రామాయనం వింటే మనలో తప్పకుండా ఒక మంచి మార్పు సాధ్యపడుతుందనానరు. శ్రీరాముని ప్రయాణాన్ని రాయామణం మనకు తెలియజేస్తుందన్నారు. స్నేహబంధం, స్నేహ ధర్మం, అనుబంధ బాంధవ్యాలను తెలియజేస్తుందన్నారు. సత్యం, ధర్మంలను శ్రీరాముడు ఆచరించిన విధానం మనకు ఎంతో ఆదర్శనీయమన్నారు. సోందర బంధానికి రామలక్ష్మణులు తార్కాణంగా నిలుస్తారన్నారు. రాముని నామమే సత్యమన్నారు. అందరినీ ఆనందిపజేసేవాడు రాముడని, మైత్రి ప్రాధాన్యత తెలిపేదే కిష్కిందకాదన్నారు. కష్టాలలో సైతం మన వెన్నంటి ఉండేవాడే స్నేహితుడన్నారు. స్నేహితుల మధ్య బేదాభిప్రాయాలు ఉండవని, గర్వ ఎప్పుడూ పనికిరాదనాన్నరు. వాలి, సుగ్రీవుల వలె అన్నదమ్ములు ఉండరాదన్నారు. భర్త ఆత్మ అయితే భార్య శరీరమని, వీటిని వేరుచేసి చూడలేమన్నారు.ఏడువు వ్యక్తిలో ఆలోచన శక్తిని నశింపచేస్తుందన్నారు. గ్రామం ఒకే మాటపై నడవాలని సూచించారు.

కార్యక్రమంలో శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షురాలు వత్స మాని కామేశ్వరమ్మ, కోశాధికారి వేదుల సోమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సర్వమంగళశాస్త్రిని జ్ఞాపికతో సత్కరించారు.

పెద్దసంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని ప్రవచనం ఆలకించి, హరికథను తిలకించారు. అనంతరం ప్రసాద వితరణ జరిపారు. అనంతరం పౌరాణిక నాటకం గయోపాఖ్యానం, కురుక్షేత్రం సన్నివేశాలను ప్రదర్శించారు.

చంద్రబాబు చొరవతో వందశాతం పవర్‌సప్లై

- పోలవరంతో రాష్ట్రం శశ్యస్యామలం
- స్మార్ట్ సీటి అంటే పేదవాడికి అవకాశం కల్పించాలి
- అసెంబ్లీలో ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ముఖ్యమంత్రి చొరవతో పవర్ సప్లై వందశాతం విజయంసాధించామ న్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయితే ఆంధ్రప్రదేశ్ శస్యసామలం అవుతుందని వాసుపల్లి గణేష్ కుమార్ అసెంబ్లీలో మాట్లాడారు. స్మార్ట్‌సిటీ పేదవారు, ధనవంతులు వుంటారని, విశాఖలో చూస్తే లక్ష యాభై వేలు మంది హాకర్స్ వున్నారని, భారత దేశంలో 6కోట్లు మంది నివాసిస్తున్నారని, వారి టర్నోవర్ 16వేల కోట్లు వున్నప్పటికి దుర్భలమైన జీవితాలు గడుపుతున్నారని చెప్పారు. వారు స్మార్ట్ సీటీ లో భాగమేనా అని ప్రశ్నించారు. ఇతర ప్రదేశాల్లో హాకర్స్‌కి ప్రత్యేక జోన్‌లు ఏర్పాటు చేశారని,రోడ్డు నమ్ముకుని బ్రతికేవారికి మన రాష్ట్రంలో కూడా హాకర్స్ జోన్‌లు నిర్మించాల్సినవ సరం వుందన్నారు. ఇతర దేశాల్లో రైల్వేసంస్థ 75శాతం బిజినెస్ భూమలు ద్వారా ఆదాయం చేకూర్చుకుంటున్నారని, మన దేశంలో మాత్రం రైల్వేభూములు 4శాతం మాత్రమే ఉపయోగిస్తున్నారని, మిగిలిన ఆదాయన్ని ప్రయాణికులు వద్ద నుండి వసూళ్ళు జరుగుతున్నాయని లేవనేత్తారు. విశాఖ నడిబొడ్డున వున్న వేలఎకరాల రైల్వేభూముల్లో కొంతభాగం హాకర్స్‌కు కేటాయించేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.1964లో రోడ్డు 3వేల వెహికల్స్ వుండేవని, ప్రతి ఎడాది 60వేల నూతన వెహికల్స్ రోడ్లపైకి వస్తున్నాయని, ప్రస్తుతం 15లక్షల వెహికల్స్ వున్నాయని వెల్లడించారు. 73వేల కుటుంబాలుకు రోడ్డు అయిన జగదాంబ జంక్షన్ రోడ్డు విస్తరణలో కేవలం 150 కుటుంబాలు వలన ఇబ్బందులు తలెత్తున్నాయని చెప్పారు. స్మార్ట్ సిటీ విశాఖలో టూరిజం పేరుతో బీచ్‌రోడ్డులో ఒక ఆడియో ఫంక్షన్‌కు అన్ని రోడ్డులు మూసివేశారని, డబ్బు వున్నవాళ్ళకే స్మార్ట్ సిటీ అని పేదవాళ్ళకు అవసరం లేదా అని ప్రసంగించారు.

యువతను స్వతంత్రంగా ఆలోచించనివ్వాలి

వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు



తనోజ్‌ను సత్కరిస్తున్న వీసీ నాగేశ్వర రావు

ఏయూ, న్యూస్‌లీడర్: యవ్వనస్తులకు స్వతంత్ర ఆలోచనలు ఉంటాయని, వీటిని తల్లిదండ్రులు గౌరవించాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో నిర్వహించిన'వర్తమాన సమాజంలో యువత-వేర్పాటు వైఖరులు, మిళితం చేసే ప్రయత్నాలు' అంశంపై నిర్వహించిన సదస్సును ఆయన ప్రారంభించారు. సదస్సు ప్రత్యేక సంచికను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ తమ ఆలోచనలను పెద్దలు గౌరవించాలనే భావన యువతలో ఉంటుందన్నారు. దీనిని నిర్లక్ష్యం చేసిన సమయంలో వీరు సమాజం నుంచి, కటుంబం నుంచి వేర్పడటం జరుగుతోందన్నారు. సదస్సులో వేర్పాటుకు కారణాలు, వీరిని మిళితం చేయడానికి అవకాశాలను చర్చించాలన్నారు. సదస్సు సంచాలకులు ఆచార్య పి.డి సత్యపాల్ మాట్లాడుతూ నేడు యువతకు ఒక సమస్యగా పరిగణించడం జరుగుతోందన్నారు. వీరిని మలచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కుల, ప్రాంత, లింగ, విద్య సంబంధంగా వీరు వేర్పాటుకు గురవుతున్నారు. యువతపై ఈ సంవత్సరం మరో రెండు సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. అమెరికాలోని హెల్లెర్ స్కూల్ ఆఫ్ సోషల్ పాలసీ అండ్ మేనేజ్‌మెంట్ సభ్యులు తనోజ్ మెష్రామ్ మాట్లాడుతూ విద్య యువతకు ఎంతో కీలకమన్నారు. ప్రాథమి, ఉన్నత విద్యను నిధుల కేటాయింపు, ఫలితాలను వివరించారు. యువత జాతి నిర్మాణానికి సిద్ధం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కేంద్రం సిబ్బంది, వివిధ ప్రాంతాల నుంచి హాజరైన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. వీసీ నాగేశ్వర రావు వర్సిటీ తరఫున సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.

ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఏప్రిల్ 1వ తేదీ ఆదివారం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఆర్యవైశ్య వధూవరుల పరిచయ మహాసభను నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు పొటూరి రామారావు, సెక్రటరీ కందుల మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్యులు తమ కుటుంబాలలోని పెళ్ళి కావలసిన యువతీ యువకుల వివరాలను ముందుగా నామ మాత్రపు రుసుముతో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో గల సంఘం కార్యాలయంలో నమోదు చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు 92468 00766, 92475 87818 నెంబర్లకు సంప్రదించాలని వారు ఈ ప్రకటనలో కోరారు.

నేటిబాలలే రేపటిపౌరులు

ఐఎన్‌టియూసీ కార్యదర్శి రాజశేఖర్



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: మనిషి ఉన్నతశిఖరాలకు ఎదగడంలో విద్యార్థిదశ చాలా కీలకమని నేటిబాలలే రేపటిపౌరులని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ ఐఎన్‌టియూసీ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ తెలిపారు. నగరంలో అల్లిపురం ప్రాంతంలో వున్న ఎస్ఎస్ఐ పాఠశాల ప్రథమ వార్షికోత్సవం ప్రేమసమాజం ఆడిటోరియంలో యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఈరోజు బాలలే భవిష్యత్తులో మనదేశానికి సైనికుల్లా పనిచేస్తారని సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్న మాటలు ప్రతిఒక్కరూ గుర్తుచేసుకో వాలన్నారు. ఈకార్యక్రమంలో కె. మహంతి, శ్రీపూజఫౌండేషన్‌చైర్మన్ వానపల్లి రవికుమార్, పాఠశాల ప్రిన్సిపల్ డైరెక్టర్ కె వరలక్ష్మీ,దుగ్గివలస దివాకర్, కదలి, ఎం ఉమామహేశ్వరావు, వి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పిస్తాం



అమదాలవలస, న్యూస్‌లీడర్: పురపాలక సంఘం పరిధి అన్ని వార్డుల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత పేర్కొన్నారు. 20వ వార్డు ప్రశాంతినగర్‌లో నాలుగు లక్షల రూపాయల ఎస్.ఎఫ్.సి నిధులతో సిసి రోడ్ నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందంటే అది తెలుగుదేశం పార్టీ ఘనతేనని, రాబోయే రోజుల్లో మరెన్నో అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తున్నామని ఆమె తెలిపారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో కమీషనర్ బొడ్డేపల్లి రాము,జన్మభూమి కమిటీ సభ్యులు విద్యాసాగర్, కౌన్సిలర్ రెడ్డి గౌరి బొడ్డేపల్లి లక్ష్మణరావు, రెడ్డి రాంబాబు,మున్సిపల్ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ఆరోగ్య దాయకం

వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు



రక్తదానం చేసిన వారిని అభినందిస్తున్న ఏయూ వీసీ తదితరులు

రక్తదానం చేయడం ఎంతో ఆరోగ్యదాయకమని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి రక్తదాతగా నిలవాలని సూచించారు. ఒక యూనిట్ రక్తం నలుగురి ప్రాణాలను రక్షిస్తుందన్నారు. ప్రతీ మూడు నెలలకు రక్తదానం చేసే విధంగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఏడాదికి లక్షమంది ప్రాణాలను నిలిపే విధంగా వర్సిటీ విద్యార్థులు రక్తదానం చేయాలన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వర రావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని, ఎన్‌సిసి సమన్వయకర్త డాక్టర్ ఎస్.ఎం యుగంధర్, ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త డాక్టర్ సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, సింబయాసిస్ టెక్నాలజీస్ సిఇఓ ఓరుగంటి నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులను వీసీ నాగేశ్వర రావు తదితరులు అభినందించారు.

అశోక్ గజపతిరాజుకి ఘన స్వాగతం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: పదవులు కాదని రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని పార్టీ ఆదేశాల మేరకు కేంద్రమంత్రిపదవికి రాజీనామా చేసి తొలిసారిగా విజయనగరం విచ్చేయుచున్న మాజీ కేంద్రమంత్రి, విజయనగరం పార్లమెంటరీ సభ్యులు అశోక్ గజపతిరాజు కు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు విశాఖ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర నాయకత్వ శిక్షణా శిబిరం డైరక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు విశాఖపట్టణం ఎయిర్ పోర్టులో అశోక్ గజపతిరాజు కి స్వాగతం పలుకుతూ మీరు తీసుకున్న నిర్ణయం ఉత్తరాంధ్ర ప్రజల మన్ననలును పొందిందని కొనియాడారు.

లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న అశోక్ గజపతిరాజు

మాజీ కేంద్రమంత్రివర్యులు, విజయనగరం పార్లమెంటరీ సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు సతీసమేతంగా సింహాచలం శ్రీ లక్ష్మీనరస్సింహస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర నాయకత్వ శిక్షణా శిబిరం డైరక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు.అనంతరం ర్యాలీగా విజయనగరం చేరుకోనున్నారు

చిన్న భద్రాచలంగా ఊడికలపాడు



తీరువీది కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ లక్ష్మణరావు

కోటబొమ్మాళి, (న్యూస్‌లీడర్) : మండలం ఊడికలపాడు గ్రామంలో వెలిసిన శ్రీరామమందిర్‌లో నవమి ఉత్సావాలు భద్రాచలంకు తలపించేలా ప్రారంభమయ్యాయి. మూడు రోజులు ఈ గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలు గ్రామ ప్రజలతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలతో పండగల జరుగుపుకుంటారు. మొదటి రోజు ఉదయం 7గంటలకు శివశంకర భక్తభజనబృందం వారిచే నృత్య గీతాలతో అశేష భక్తజన సంతోషం మధ్య స్వామి వారి తీరువీది, చక్రతీర్ధ స్నానం వంటి కార్యక్రమాలు సర్పంచ్ గొండు లక్ష్మణరావు, ఆలయధర్మకర్త ననపల కరుణ్‌కుమార్ అధ్వర్యంలో వేలాదిమంది భక్తులతో నిర్వహించారు. అనంతరం ప్రముఖవేద పండితులు సునరావు చంద్రశేఖరశర్మ అధ్వర్యంలో స్వామివారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు ఈ కుంకుమపూజలో పాల్గొన్నారు.

పోలీసు ఉద్యోగుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు

జిల్లా ఎస్పీ జి. పాలరాజు



విజయనగరం : జిల్లా పోలీసుశాఖలో పనిచేస్తూ జిల్లా పోలీసు ఉద్యోగుల కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యత్వం కలిగిన పోలీసు ఉద్యోగుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లను జిల్లా ఎస్పీ జి. పాలరాజు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. 2016-17 ఆర్థిక సంవత్సరానికి కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో వచ్చిన లాభాలలో కొంత మొత్తాన్ని ఉద్యోగుల సంక్షేమానికి ఉపయోగించినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా కోఆపరేటివ్ సభ్యత్వం కలిగిన ఉద్యోగుల పిల్లల్లో 10వ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబర్చిన 20మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 3వేలు చొప్పున, ఇంటర్మీడియట్ పరీక్షలలో ప్రతిభ కనబర్చిన 20మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.4వేలు చొప్పున మెరిట్ స్కాలర్‌షిప్‌లను జిల్లా ఎస్పీ అందజేసారు. కోఆపరేటివ్ సభ్యత్వం కలిగిన పోలీసు ఉద్యోగులందరికి కుర్చీలను జిల్లా ఎస్పీ అందజేసారు. అదేవిధంగా జిల్లా పోలీసు ఉద్యోగుల కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ జనరల్‌బాడీ సమావేశాన్ని నిర్వహించి కొన్ని కీలక నిర్ణయాలను చేపట్టినట్లుగా ఆయన తెలిపారు. ఇందులో భాగంగా కోఆపరేటివ్ సభ్యత్వం కలిగిన ఉద్యోగులు ఎవరైనా ఇకపై ఉద్యోగ విరమణ చేసినట్లయితే వారికి కోఆపరేటివ్ సొసైటీ తరుపున రూ.4 వేలును, కోఆపరేటివ్ సభ్యత్వం కలిగిన ఉద్యోగులు ఎవరైనా ఇకపై మరణించినట్లయితే వారి కుటుంబానికి రూ.30వేలును ఇవ్వనున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణ, ఎఆర్ డిఎస్పీ ఎ.హనుమంతు, ఆర్ఐలు శ్రీహరిరావు, రామకృష్ణ, రమేష్, పోలీసు సంఘం అధ్యక్షులు ఎం.వి.ఆర్.సింహాచలం (రామూ), కోఆపరేటివ్ అధ్యక్షులు ఎం.నీలకంఠంనాయుడు, జి. రఘు, ఎస్. పైడిరాజు, ఎస్. శ్రీనివాసరావు, వి.చిన్నికృష్ణ, వి. వేణుగోపాలరావు, పోలీసు పిఆర్వో కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వండర్ బుక్‌ఆఫ్ రికార్డ్స్

జిల్లా సమన్వయకర్త డా॥ గణగళ్ల



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రపంచ ప్రఖ్యాత చెందిన వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ విశాఖ జిల్లా కో-ఆర్డినేటర్‌గా ప్రముఖ సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ 'అర్పిత' వ్యవస్థాపకులు డా॥ గణగళ్ళ విజయ్ కుమార్ నియామకపత్రం అందుకు న్నారు. ఈ మేరకు శనివారం ఉదయం సంస్థ నుంచి లేఖను పొందారు. లండన్‌కు చెందిన ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖపట్నం జిల్లా ప్రతినిధిగా డా॥ గణగళ్ల విజయ్‌కుమార్‌ను ఎంపిక చేసింది. వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రదర్శనలు కనపరిచే ప్రతిభామూర్తుల వివరాలను 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్' ఏటా విడుదల చేసే పుస్తకంలో నమోదు చేయటం విదితమే. 2010లో డా౹౹౦టక: బీవీఆర్‌కెజీ నీలం కపూర్ ఈ సంస్థను స్థాపించారు. ఈ రికార్డు సంస్థలో 170 దేశాలలో కొనసాగుతుందన్నారు. భారతదేశంలో సచిన్ టెండుల్కర్, రజనీకాంత్, అమితాబచ్చన్, డా॥ సి. నారాయణరెడ్డి, దాసరి నారాయణరావు వంటి వారికి రికార్డ్స్ ఇవ్వటం జరిగింది. తనను ఈ పదవికి ఎంపిక చేసిన వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ భారత జాతీయ కో-ఆర్డినేటర్ బింగి నరేంద్రగౌడ్, రికార్డ్స్ మేనేజ్‌మెంట్ డా॥బి. బలరామకృష్ణాజీలకు గణగళ్ళ కృతజ్ఞతలు తెలిపారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

కోటబొమ్మాళి, (న్యూస్‌లీడర్): మన గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవలని హరిశ్చంద్రపురం సర్పంచ్ పూజారి శైలజసత్యనారాయణ అన్నారు. మండలం, హరిశ్చంద్రపురం పంచాయతీలో నరసన్నపేటకు చెందిన జీకెశ్రీ ఆసుపత్రి వారు నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు సప్తగిరి, శ్రీనివాసరావులు 200మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిభిరంలో న్యాయవాది బి. నర్సింహమూర్తి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అత్యుత్తమ బోధన జరపాలి

రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వరరావు



ప్రసంగిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు

ఏయూ, న్యూస్‌లీడర్: అధ్యాపకులు తమ మెరుగైన బోధన నైపుణ్యాలను విద్యార్థులకు సంపూర్ణ జ్ఞానాన్ని అందించాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక పునశ్చరణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ నేటి యువత సాంకేతికతలను సులభంగా ఆకళింపు చేసుకోవడం జరుగుతోందన్నారు. సాంకేతికతను ఉపయుక్తంగా మార్చుకుంటూ బోధనను బలోపేతం చేయాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన అంశాలను విద్యార్థులకు తెలియజేయాలన్నారు. శిక్షణ కార్యక్రమం సమన్వయకర్త, పాలక మండలి సభ్యులు ఆచార్య ఎం.ప్రసాద రావు మాట్లాడుతూ శిక్షణలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. నిపుణుల మార్గదర్శకంతో అధ్యాపకులకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం జరిగిందన్నారు.

ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ అధ్యాపకుల్లో మెరుగైన బోధన పటిమను కలిగించే విధంగా మానవ వనరుల అభివృద్ధి కేంద్రం శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో కేంద్రం ఆచార్యులు ఎస్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు. శిక్షణ పూర్తిచేసిన వారికి ప్రశంసా పత్రాలను రిజిస్ట్రార్ అందజేశారు.

కర్భన ఉద్గారాలు నివారించండి, ఎర్త్ అవర్‌ను జయప్రదం చేయండి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: "ఎర్త్ అవర్" అనేది ప్రతి ఏటా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని ఈ ఏడాదీ అలాగే నిర్వహిద్దామని డాక్టర్ ఎస్ విజయకుమార్ నేతృత్వంలోని పర్యావరణ మార్గదర్శి నగరంలో శుక్రవారం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా నగరంలోని కె.కాలనీలోని జివిఎమ్‌సి ఉన్నత పాఠశాలలో ఒక సమావేశం నిర్వహించడం జరిగింది.

కె.కాలనీ ప్రధాన ఉపాధ్యాయులు ఎ ఎస్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక గంటపాటు విద్యుత్ దీపాలు ఆపివేయడం ద్వారా వారు మన భూగోళం భవిష్యత్తును కాపాడే ప్రయత్నం చేద్దామన్నారు. ఈ కార్యక్రమం (డబ్ల్యు డబ్ల్యు ఎఫ్) " వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్" వారి పర్యవేక్షణలో జరుపబడుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు వారికి అవసరం లేని విద్యుత్ దీపాలను ఇతర విద్యుత్ పరికరాలను 8:30 నుండి 9:30 వరకు ఆపివేయడం ద్వారా వారి భాగస్వామ్యాన్ని వారికి భూగ్రహం మీద ఉన్న బాధ్యతను తెలియజేయవచ్చు. ఈ కార్యక్రమం ప్రతి ఏటా మార్చి నెలలో ఆఖరు శనివారం జరుపబడుతుంది, ప్రజలలో భూతాపం వలన కలిగే నష్టాలపై అవగాహన కలిగిస్తుంది. మొట్టమొదట 2007 వ సంవత్సరంలో ఆస్ట్రేలియాలోని 2 కోట్లకు పైగా సిడ్నీ నగర వాసులు వారికి అవసరంలేని విద్యుత్ దీపాలను, ఇతర విద్యుత్ పరికరాలను ఆపివేసెను, ఈ ప్రదర్శన ద్వారా "ఎర్త్ అవర్" ప్రేరేపితమైంది.

పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ ప్రతినిధి జి.సుష్మ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 120 దేశాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయన్నారు. "ఎర్త్ అవర్" కార్యక్రమంలో భాగస్వామ్యం చాలా సులభం. ప్రతి ఏటా ఒక నిర్ణీత సమయంలో నిర్ణయించబడుతుంది. ఆ నిర్ణీత సమయంలో అందరూ వారు వినియోగించని, విద్యుత్ దీపాలను, విద్యుత్ పరికరాలను ఆపివేయండి. పిల్లలను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా చేయండి ఇంకా చాలా ఇతర మార్గాల ద్వారా మీ మద్దతును తెలియజేయవచ్చు. ఒకవేళ మీకు విద్యుత్ దీపాలను ఆపివేయడం కుదరకపోతే, టి.వి, కంప్యూటర్, వీడియో గేమ్స్‌ల వినియోగం నిలిపివేయడం ద్వారా మీ భాగస్వామ్యాన్ని తెలియజేయవచ్చు. ఒకసారి కార్యక్రమం ముగిసిన తరువాత మనం ఎంత విద్యుత్‌ను ఆ గంటలో ఆదా చేశామో నివేదికలు వెలువడతాయి. ఊహించండి ఇలా మనమంతా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఎంత విద్యుత్‌ను ఆదా చేయగలుగుతామన్నారు.

ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లాకు చెందిన మహారాజా కళాశాల సోషల్ వర్క్ విద్యార్ధినులు కె.దివ్య, ఎస్ రాశి, పిఎమ్‌వి వాలంటీర్లు మున్నీషా, రమ, మల్లిక, ఇంజనీరింగు విద్యార్ధిని ఐ. బాలశిరీష తదితరులు పాల్గొని మాట్లాడారు.

చంద్రయాన్ - 2 ప్రయోగం వాయిదా : ఇస్రో

చంద్రయాన్ -2 ప్రయోగం వాయిదా పడినట్టు భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం (ఇస్రో) ఛైర్మన్ డాక్టర్ కె.శివన్ తెలిపారు. చెన్నై ఎయిర్ పోర్టులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ ప్రయోగాన్ని వచ్చే నెలలో నిర్వహించాలనుకుని ముందుగా భావించినప్పటికీ సాంకేతిక కారణాల రీత్యా వాయిదా వేస్తున్నట్టు చెప్పారు. నిపుణులు కొన్ని మార్పులను సూచించారని, చంద్రయాన్ -2 ప్రయోగం అక్టోబర్ లో ఉంటుందని తెలిపారు. జాలర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించనున్న మొబైల్ యాప్ పనులు ఈ నెలాఖరులోగా పూర్తవుతాయని, ఏప్రిల్ నుండి అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. కాగా, చంద్రుడిపై మరిన్ని పరిశోధనల నిమిత్తం చేపట్టనున్న ఈ ప్రయోగానికి పూర్తిగా దేశీయ పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటున్నారు. రూ.800 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రయోగంలో జీఎస్ఎల్‌వీ ద్వారా ఆర్బిటర్, ల్యాండర్, రోవర్ లను చంద్రుడిపైకి పంపనున్నారు. ఇదిలా ఉండగా, ఈ నెల 29న జీశాట్ -6 ఏ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నట్టు ఇస్రో ప్రకటించింది. జీఎస్ఎల్‌వీ-ఎఫ్ 08 ద్వారా దీనిని ప్రయోగించనున్నారు. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రంలోని రెండో లాంచ్ పాడ్ నుంచి ఈ ప్రయోగం చేపట్టనున్నట్టు పేర్కొంది.



మరో పాలసీ బ్యాన్ చేస్తూ ట్రంప్ సంతకం

వాషింగ్టన్ :
అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ దేశ సైన్యంలో ట్రాన్స్‌జెండర్లపై నిషేధం విధిస్తూ చేసిన తీర్మానంపై సంతకం చేశారు. అయితే, ఇతర సాయుధ బలగాల్లో వారిని ఉపయోగించుకునేందుకు కొంత విస్తృత భావనతో ఆలోచించాలని చెప్పారు. అమెరికా సైన్యంలో ఇప్పటి వరకు స్వలింగ సంపర్కులు సైతం తమ సేవలు అందించారు. అయితే, వారితో పలుమార్లు సమస్యలు వస్తున్నాయని, వారిలో చాలామంది ఆత్మన్యూనతవంటి భావనలతో జీవితాలపై ఆసక్తి లేకుండా బతికేస్తున్నారని, ఆ పరిస్థితుల్లో ఉన్న వ్యక్తులు సైన్యంలో ఉపయోగించుకుంటే సమస్యలు వస్తాయని వారిని మున్ముందు కొనసాగించకూడదని నిర్ణయించారు. జెండర్ డిస్ఫోరియా అనే లక్షణం స్వలింగ సంపర్కుల్లో ఉంటుందని, వారికి వ్యక్తిగతంగా కొంత వైద్యం చేయించుకోవాల్సిన అవసరం ఉంటుందని, అలాగే, మందులు ఉపయోగించడం, అవసరం అయితే, శస్త్ర చికిత్సలు వెళ్లడం లాంటివి ఉంటాయని, వారితో మిలిటరీలో ప్రమాదం అని భావించి ఈనిర్ణయం తీసుకున్నట్లు వైట్ హౌస్ ప్రకటించింది. ఈ మేరకు వైట్ హౌస్ డిఫెన్స్ సెక్రటరీ జిమ్ మట్టిస్ ప్రకటన చేశారు. 'తాజాగా మా అధ్యక్షుడు సంతకం చేసిన కొత్త పాలసీ ద్వారా భౌతికంగా, మానసికంగా సమర్థులైనవారే సైన్యంలోకి రావాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం ద్వారా ప్రపంచంలోనే మేటి అయిన సైన్యాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాం' అని ఆయన తెలిపారు.



కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..
ఇద్దరు ఉగ్రవాదుల హతం



శ్రీనగర్:
జమ్ముకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో శనివారం ఉదయం భద్రతాసిబ్బంది, ఉగ్రవాదుల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు ముష్కరులను భద్రతాసిబ్బంది మట్టుబెట్టారు. అనంత్‌నాగ్‌లోని శిస్రాగమ్ గ్రామంలో ఉగ్రవాదులు సంచరిస్తున్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో గత రాత్రి నుంచి భద్రతాసిబ్బంది ఆ ప్రాంతంలో కార్డన్ సెర్చ్ చేప ట్టారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున ఓ ఇంట్లో దాగి ఉన్న ముష్కరులు భద్రతాసిబ్బందిపైకి కాల్పులు జరిపారు. దీంతో సిబ్బంది ఎదురుకాల్పులకు పాల్పడ్డారు. ఈ కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ పూర్త యిందని.. ఘటనాస్థలం నుంచి ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. హతమైన ముష్కరుల వివరాలపై ఆరా తీస్తున్నారు.

దేశంలో బీరు తాగేవారు తక్కువే...
తాజా నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ :
ఆసియా ఖండంలోని మిగతా దేశాలతో పోలిస్తే మన దేశంలో బీరు తాగే వారి సంఖ్య తక్కువేనని తాజా అధ్యయన నివేదిక వెల్లడించింది. ఆసియా ఖండంలో బీరు తలసరి వినియోగం 20.9 లీటర్లు కాగా, మన దేశంలో 5.1 లీటర్లేనని తాజాగా జరిపిన అధ్యయనంలో తేలింది. సంప్రదాయ పద్ధతులు, బీరు లైసెన్సింగ్ నిబంధనలు, పెరిగిన సుంకాల కారణంగా ధర పెరగడం వల్ల దేశంలో బీరు తాగే వారి సంఖ్య తక్కువగా ఉందని నివేదిక పేర్కొంది. మారుతున్న జీవనశైలి, పెరిగిన ఆదాయాలు, పాశ్చాత్య జీవన పద్ధతులను అవలంభిస్తుండటం వల్ల దేశంలో 2022 వరకు బీరు అమ్మకాల సగటు 6.9 శాతానికి పెరిగే అవకాశముందని ఫిచ్ గ్రూప్ కంపెనీ తన నివేదికలో వెల్లడించింది. కారణాలేవైనా రాబోయే నాలుగేళ్లలో బీరు తాగేవారి సంఖ్య పెరుగుతుందనడం ఆందోళనకు గురిచేస్తోంది.



నెల్లూరు జిల్లాలో దారుణం


నెల్లూరు : నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం లక్ష్మీపురంలో దారుణం చోటుచేసుకుంది. ఓ ఆగంతకుడు ఇద్దరు పిల్లలు, భార్యపై గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. దాడి అనంతరం తానూ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నెల్లూరు జిల్లాలోని లక్ష్మీపురంలో శ్రీను అనే వ్యక్తి భార్య ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నాడు. ఆర్థిక ఇబ్బందుల వల్ల భార్యభర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలోనే శనివారం భార్య సహా ఇద్దరు పిల్లలను గొంతు కోసి తాను ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటనలో భార్య, ఇద్దరు పిల్లల పరిస్థితి విషమంగా ఉంది. శ్రీను మృతిచెందాడు.

ఈ బుడతడు ఒక్కరోజు పోలీస్...



ముంబయి:
లక్ష్యాలు నిర్దేశించుకోవడానికి వయసుతో నిమిత్తం లేదు. చుట్టూ ఉన్న వ్యక్తుల్ని చూసో, లేదా పెరిగిన వాతావరణం వల్లనో పిల్లలు చిన్నతనం నుంచే డాక్టర్, పోలీస్, పైలట్ అవ్వాలని ఒక్కొక్కరూ ఒక్కో కోరికను బయటపెడుతుంటారు. అయితే కొందరి ఆలోచనలు వయసుతోపాటు మారిపోతుంటాయి. కొందరికి మాత్రం ఎప్పటికయినా ఫలానా అవ్వాలనే కోరిక బలంగా నాటుకుని పోతుంది. ముంబయికి చెందిన అర్పిత్ మండల్ అనే ఏడేళ్ల చిన్నారిది కూడా ఇదే పరిస్థితి. కాకపోతే అతడి ఆశయానికి కేన్సర్ మహమ్మారి మోకాలడ్డుతోంది. ముంబయికి చెందిన ఏడేళ్ల అర్పిత్ మండల్ అనే బాలుడు కేన్సర్ వ్యాధితో బాధ పడుతున్నాడు. అయితే ఈ బుడతడికి పోలీసవ్వాలనే కోరిక ఉందట. విషయం తెలుసుకున్న 'మేక్ ఎ విష్ ఇండియా ఫౌండేషన్', ముంబయి పోలీసులు కలిసి గురువారం ఆ చిన్నారి కలను సాకారం చేశారు. ఇందులో భాగంగా అర్పిత్ ఖాకీ చొక్కా వేసుకుని పోలీసుల సీటులో దర్జాగా కూర్చున్నాడు. రోజంతా ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నాడు. ఈ సమయంలో తీసిన ఫోటోను ముంబయి పోలీసులు ట్విటర్‌లో పంచుకున్నారు. 'కేన్సర్‌ని సైతం లెక్కచేయని ఓ బాలుడు..పోలీసవ్వాలనే తన లక్ష్యాన్ని కచ్చితంగా సాకారం చేసుకుంటాడు' అని రాసిన ఫోటోను ట్విటర్‌లో పోస్ట్ చేశారు. దీంతో ట్విటర్ లో ముంబయి పోలీసులకు ప్రశంసలు దక్కుతున్నాయి. ప్రాణాంతక వ్యాధులతో బాధపడే 3-17 సంవత్సరాల్లోపున్న పిల్లల కలలు సాకారం చేసేందుకు 'మేక్ ఎ విష్ ఇండియా ఫౌండేషన్' కృషి చేస్తోంది.

టీఆర్ఎస్ శిఖండి.. కేసీఆర్ సైంధవుడు
సీపీఐ నేత రామకృష్ణ విమర్శలు



కేంద్ర ప్రభుత్వం అవిశ్వాస తీర్మానం విషయంలో తెలంగాణలోని టీఆర్ఎస్, తమిళనాడులోని అన్నాడీఎంకే పార్టీలు శిఖండి పాత్ర పోషిస్తున్నాయని సీపీఐ నేత రామకృష్ణ విమర్శించారు. కేసీఆర్ ఓ సైంధవుడిలా అడ్డుపడుతున్నారని, ఏపీ ప్రజలపై ఆయనకు ఏమాత్రం ప్రేమ ఉన్నా కేంద్రంపై అవిశ్వాసానికి ఆయన సహకరించి ఉండేవారని అన్నారు. సంగనాది మాటలు చెబుతున్న కేసీఆర్, బీజేపీతో లాలూచీ పడ్డారని, మోదీకి ఊడిగం చేస్తున్నారని, కేంద్రంపై అవిశ్వాసతీర్మానం చర్చకు రాకుండా ఆయన ఆటంకాలు కల్పిస్తున్నారని, అవిశ్వాస తీర్మానంపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని విమర్శించారు. ఈ నెల 27న అంబేద్కర్ విగ్రహాల వద్ద రాజ్యాంగ పరిరక్షణ దినం పాటిస్తామని రామకృష్ణ చెప్పారు.

తెలంగాణలో 'పది' ప్రశ్నపత్రాల లీకేజీ కలకలం



హైదరాబాద్ : తెలంగాణలో పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ కలకలం సృష్టిస్తోంది. రోజుకో సెంటర్‌లో ప్రశ్న పత్రాలు లీకేజీ అవుతుండటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌సి బోర్డు డైరెక్టర్ సుధాకర్ మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఐదు చోట్ల పేపర్ లీకేజీని గుర్తించామన్నారు. నిర్మల్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, జగిత్యాల జిల్లాల్లో పేపర్లు లీకైనట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 28 మంది టీచర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి 12 మంది టీచర్లను సస్పెన్షన్ చేశామన్నారు. వాట్సప్ ద్వారా గంట ముందే ప్రశ్నపత్రాలు లీకవుతున్నట్లు గుర్తించామన్నారు. దీంతో ఇకపై ఇన్విజిలేటర్లకు స్మార్ట్‌ఫోన్‌లు పరీక్ష కేంద్రంలోకి అనుమతిని నిషేధించామన్నారు.

119వ రోజు ప్రజా సంకల్పయాత్ర



గుంటూరు :
వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి 119వ రోజు ప్రజాసంకల్పయాత్ర ప్రారంభమైంది. చిలకలూరిపేట మండలం, కోమిటినేనివారిపాలెం పాదయాత్ర ప్రారంభం.

ఎస్‌బిఐకి రూ.250 కోట్లు టోకరా

చెన్నై :
చెన్నైలోని నాదెళ్ల సంపత్ జ్యూయలరీ సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)కు టోకరా ఇచ్చింది. ఇటీవల 14 బ్యాంకుల్లో రూ.824 కోట్ల మేర రుణాలు పొంది మోసగించిన కనిష్క్ గోల్డ్ సంస్థ వ్యవహారం మరువక ముందే మరో నగల సంస్థ వ్యవహారం బయటికొచ్చింది. చెన్నైలోని నాదెళ్ల సంపత్ జ్యూయలరీ సంస్థ రూ.250 కోట్ల రుణం తీసుకుని మోసగించినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)కు ఎస్‌బిఐ ఉన్నతాధికారులు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. చెన్నై సహా పలు ప్రాంతాల్లో ఏడు శాఖలున్న నాదెళ్ల సంపత్ జ్యూయలరీ సంస్థ నెలసరి చిట్టీలు కట్టిన వారికి కూడా తిరిగి నగదు చెల్లించలేదన్నారు. నెలవారీ చిట్టీల రూపంలో 21వేల మంది నుండి రూ. 75 కోట్లు వసూలు చేసినట్లు ఎకనమిక్ అఫెన్స్ వింగ్(ఇఒడబ్ల్యు) పోలీసులు తెలిపారు. 2017 అక్టోబరులోనే ఈ కంపెనీ దివాలా తీసినట్లు పేర్కొన్నారు. 2010 నుంచి ఈ సంస్థ నకిలీ దస్త్రావేజులతో రూ.250కోట్ల మేర రుణాలు పొందినట్లు ఎస్‌బిఐ వెల్లడించింది.

ఫేస్‌బుక్‌ను వీడుతున్న టాప్ కంపెనీలు
ఖాతాలను తొలగించుకున్న టెస్లా, స్పేస్‌ఎక్స్ కంపెనీలు



న్యూయార్క్:
కోట్లాది మంది ఖాతాదారుల వ్యక్తిగత సమాచారం దుర్వినియోగమైందంటూ గత కొన్ని రోజులుగా ప్రముఖ సోషల్‌మీడియా సంస్థ ఫేస్‌బుక్ ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. దీంతో ఫేస్‌బుక్ చిక్కుల్లో పడింది. ఈ వ్యవహారంపై అసంతృప్తిగా ఉన్న యూజర్లు ఫేస్‌బుక్ ఖాతాలను తొలగించాలని సోషల్‌మీడియాలో పిలుపునిస్తున్నారు. హ్యాష్‌ట్యాగ్‌తో ఉద్యమం ప్రారంభించారు. తమవైపు నుంచి పొరబాటు జరిగిందని సంస్థ అధినేత మార్క్ జుకర్‌బర్గ్ క్షమాపణలు చెప్పినప్పటికీ.. ఈ ఉద్యమం ఆగట్లేదు. తాజాగా మొజిల్లా, టెస్లా, స్పేస్‌ఎక్స్ లాంటి ప్రముఖ కంపెనీలు కూడా ఫేస్‌బుక్‌ను వీడుతున్నాయి. ఫేస్‌బుక్‌లో టెస్లా, స్పేస్‌ఎక్స్ కంపెనీల ఖాతాలను తొలగించినట్లు ఆ సంస్థల అధినేత ఎలన్ మస్క్ ప్రకటించారు. ఫేస్‌బుక్‌పై ఆరోపణలు వెల్లువెత్తగానే స్పేస్‌ఎక్స్, టెస్లా ఖాతాలను తొలగించాలంటూ ట్విటర్‌లో ఎలన్‌మస్క్‌ను ఆయన ఫాలోవర్లు కోరారు. దీంతో ఖాతాలను తీసేస్తున్నట్లు ఎలన్ తెలిపారు. ఇక ప్రముఖ సెర్చ్ ఇంజిన్ మొజిల్లా ఫైర్‌ఫాక్స్ కూడా తాము ఫేస్‌బుక్ నుంచి తాత్కాలికంగా వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. అయితే మొజిల్లా తన ఖాతాను తొలగించనప్పటికీ.. ఇకపై ఈ ఖాతా నుంచి ఎలాంటి పోస్టులు చేయబోమని తెలిపింది. 'ఫేస్‌బుక్ నుంచి బ్రేక్ తీసుకుంటున్నాం. ఈ రోజు నుంచి ఈ ఖాతాలో ఎలాంటి పోస్టులు పెట్టబోం. ఫేస్‌బుక్ డేటాను ఇకపై మరింత భద్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామని జుకర్‌బర్గ్ చెప్పారు. అలా ప్రైవసీ సెట్టింగ్స్‌ను మెరుగుపరిచిన తర్వాత మళ్లీ ఫేస్‌బుక్‌ను ఉపయోగిస్తాం' అని మొజిల్లా చెప్పుకొచ్చింది. ఇప్పటికే వాట్సాప్ సహ వ్యవస్థాపకుడు బ్రెయిన్ ఆక్టన్ కూడా 'ఇది ఫేస్‌బుక్‌ను డిలీట్ చేయాల్సిన సమయం' అని ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ డిలీట్ ఫేస్‌బుక్ ఉద్యమం మరింత ఉధృతంగా మారుతోంది. మరోవైపు యూజర్లను కోల్పోకుండా ఉండేందుకు అటు ఫేస్‌బుక్ కూడా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. 2016లో అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ కోసం పనిచేసిన కేంబ్రిడ్జ్ అనలిటికాకు 5కోట్ల మంది ఫేస్‌బుక్ ఖాతాదారుల వ్యక్తిగత సమాచారం చిక్కిందని ఇటీవల వార్తలు వచ్చాయి. ఓ యాప్ ద్వారా ఈ సమాచారాన్ని ఆ సంస్థ సేకరించినట్లు తెలిసింది. దీంతో ఫేస్‌బుక్‌కు చిక్కులు ఎదురయ్యాయి.

వడోదరాలో ట్రాఫిక్ ఉల్లంఘనలకు
ప్రియా వారియర్ ఫొటోతో చెక్...!



ఒక్క డిఫరెంట్ ఎక్స్‌ప్రెషన్‌తో సోషల్ మీడియా సెన్సేషన్‌గా మారిపోయిన మలయాళ నటి ప్రియా ప్రకాశ్ వారియర్ పాపులారిటీ ఇప్పుడు వడోదరాలో పనిచేయనుంది.! గుజరాత్ రాష్ట్రంలోని వడోదరా నగర పోలీసులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు చెక్ పెట్టేందుకు ఆమె 'కన్ను కొట్టుడు' ఎక్స్‌ప్రెషన్‌ను ఉపయోగించుకుంటున్నారు. "రెప్పపాటు కాలంలోనే ప్రమాదాలు జరుగుతాయి. పరధ్యానం లేకుండా జాగ్రత్తగా వాహనాలు నడపండి" అంటూ రాసిన పోస్టర్‌పై ప్రియా వారియర్ ఫొటో ఉంది. మరో పోస్టర్‌పై "కొన్నిసార్లు షేరింగ్ అనేది కేరింగ్ కాదు. మీ పాస్‌వర్డ్‌లు అసలు ఎన్నటికీ ఎవరికీ చెప్పవద్దు" అని రాసి ఉంది. పలు రంగుల్లో రూపొందించిన ఇలాంటి సినిమా తరహా సందేశాల పోస్టర్లను వడోదరా పోలీసులు తమ ట్విట్టర్, ఫేస్‌బుక్ హోమ్ పేజీల్లో పోస్టు చేసింది. ప్రియా వారియర్ ఫొటోతో కూడిన ఈ తరహా పోస్టర్ల రూపకల్పన వెనుక ఓ సృజనాత్మక సంస్థ ఉన్నట్లు తెలిసింది. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద నిబంధనలను ఉల్లంఘిస్తూ యువత ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో వడోదరా పోలీసులు ఇలాంటి వినూత్న ప్రయత్నం చేయడం ప్రశంసనీయం. ఈ పోస్టర్లతో ప్రచారం వల్ల సత్ఫలితాలు వస్తున్నాయని వడోదరా పోలీసు కమీషనర్ మనోజ్ శశిధర్ మీడియాకి తెలిపారు.

80శాతం మంది యూట్యూబ్‌కు ట్యూన్ అయిపోయారు




ఢిల్లీ:
ఓ సినిమా టీజర్ చూడాలంటే యూట్యూబ్.. ఓ వెరైటీ వంట చేయాలంటే యూట్యూబ్.. చిన్న పిల్లలకు 'చిట్టి చిలకమ్మా.. అమ్మ కొట్టిందా' చెప్పాలన్నా యూట్యూబ్. ఇలా ఈ మధ్య కాలంలో యూట్యూబ్‌ను వీక్షించడం సర్వసాధారణం అయిపోయింది. ఇక బడ్జెట్లో స్మార్ట్‌ఫోన్లు, అందుబాటు ధరల్లో డేటా ఆఫర్లు వచ్చిన తర్వాత యూట్యూబ్ వాడకం మరింత ఎక్కువైంది. అందుకే మన దేశంలో 80శాతం మంది ఇంటర్నెట్ యూజర్లు యూట్యూబ్‌ను వినియోగిస్తున్నారు. ఈ మేరకు గూగుల్ ఇండియా ఓ కార్యక్రమంలో వెల్లడించింది. యూట్యూబ్‌ను భారత్‌లోకి తీసుకొచ్చి 10ఏళ్లు అవుతున్న సందర్భంగా 'బ్రాండ్‌కాస్ట్ 2018' పేరుతో ఓ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా యూట్యూబ్ భారత్‌లో ఎలా వేగంగా విస్తరించిందో గూగుల్ ఇండియా వివరించింది. ఇప్పుడు యువత నుంచి పెద్దవారి వరకు అన్ని వయసుల వారు ఈ యూట్యూబ్‌ను నిత్యం ఏదో ఒక సందర్భంలో వినియోగిస్తున్నారని తెలిపింది. భారత ఇంటర్నెట్ యూజర్లలో 80శాతం మంది యూట్యూబ్‌ను వాడుతున్నారని పేర్కొంది. '2014లో యూట్యూబ్‌లో 16 ఛానళ్లు మాత్రమే ఉండేవి. కానీ ఇప్పుడు 300లకు పైగా ఛానళ్లు అందుబాటులో ఉన్నాయి. వీటికి 10లక్షల మందికి పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. వినియోగదారులకు మరిన్ని విభిన్నమైన ఫీచర్లు అందించేందుకు మేం మరింత విస్తృతంగా పనిచేస్తాం' అని యూట్యూబ్ ఛీఫ్ బిజినెస్ అధికారి రాబర్ట్ కిన్సెల్ తెలిపారు. యూట్యూబ్‌ను 2008లో భారత్‌లో విడుదల చేశారు. ఒక్క మొబైల్ ఫోన్లలోనే యూట్యూబ్‌కు 22.5కోట్ల మంది నెలవారీ యాక్టివ్ యూజర్లున్నారు.

యూపీలో దారుణం...
వేలంపాటలో యువతి విక్రయం...!

పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పత్ జిల్లా, సురోర్‌పూర్ కలాన్ గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ఓ యువతిని కొందరు ఏజెంట్లు వేలంపాటలో పశువును అమ్మినట్లుగా అమ్మేశారు. ఈ నెల 16న చోటుచేసుకున్నఈ ఘటన వివరాల్లోకెళితే, ఇటుక బట్టీలో కూలీగా పనిచేసే ముకేశ్ అనే వ్యక్తికి సదరు యువతిని రూ.22 వేలకు బ్రోకర్లు వేలంపాటలో విక్రయించారు. అడ్వాన్సు కింద ముకేశ్ వారికి రూ.17,500 చెల్లించి తర్వాత ఆమెను పెళ్లి చేసుకున్నాడు. కానీ, మిగిలిన మొత్తాన్ని అతను వారికి చెల్లించలేదు. దీంతో వారు ఆమెను బలవంతంగా తీసుకెళ్లిపోయారు. ఆమె ఆచూకీ తెలియకపోవడంతో మనస్తాపానికి గురైన ముకేశ్ ఆత్మహత్య చేసుకున్నాడని యూపీ పోలీసులు తెలిపారు. ముకేశ్ ఆత్మహత్య కేసును విచారిస్తుండగా యువతి వేలంపాట విక్రయ ఘటన తమ దృష్టికి వచ్చిందని బాగ్‌పత్ సర్కిల్ అధికారి దిలీప్ సింగ్ తెలిపారు. ముకేశ్ కుటుంబం ఇచ్చిన ఫిర్యాదు మేరకు చట్టవిరుద్ధంగా వధువుల అక్రమ రవాణా, విక్రయం వ్యాపారం చేస్తున్న సోనూ, మోను అనే ఇద్దరు ఏజెంట్లపై కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. నిందితులు అమ్మాయిలను అసోం నుంచి తీసుకుచ్చి బాగ్‌పత్?లో వేలంపాటలో విక్రయిస్తుంటారని ఆయన తెలిపారు.


పసిడి రాకుమారి మను బాకర్



సిడ్నీ: మను బాకర్.. ఈ పేరు ఎక్కడో విన్నట్టు ఉందే అని అనుకుంటున్నారా. ఔను. నిజమే. ఐఎస్ఎస్ఎఫ్ సీనియర్ షూటింగ్ ప్రపంచకప్‌లో రెండు స్వర్ణ పతకాలతో సంచలనాలు సృష్టించిన ఈ 16 ఏళ్ల చిన్నది ఇప్పుడు జూనియర్ ప్రపంచకప్‌లోనూ తన సత్తా చాటుతోంది. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచకప్ పోటీలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా 10మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో మను స్వర్ణం సొంతం చేసుకుంది. అలాగే 10మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో మను జట్టు స్వర్ణం సొంతం చేసుకుంది. వ్యక్తిగత విభాగంలో 235.9 పాయింట్లతో మను స్వర్ణం గెలుచుకోగా.. థాయ్‌లాండ్(234.9), చైనా(214.2) క్రీడాకారిణీలు ఆ తర్వాతి స్థానాల్లో నిలిచారు. మరో భారత క్రీడాకారిణి దేవాన్ష్ రాణా 195.3 పాయింట్లతో నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. మను బాకర్, దేవాన్ష్ రాణా, మహిమా అగర్వాల్ కలిసి 10మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో అగ్రస్థానంలో నిలిచి స్వర్ణం కైవసం చేసుకున్నారు. ఆ తర్వాతి స్థానాల్లో చైనా, థాయ్‌లాండ్ నిలిచింది.

అసెంబ్లీ ప్రాంగణంలో సచివాలయ భవన ఆకృతుల ప్రదర్శన

అమరావతి : ఏపీ అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సచివాలయ భవన నూతన ఆకృతులను స్పీకర్ కోడెల శివప్రసాద్ రావు, మంత్రులు, శాసనసభ్యులు పరిశీలించారు. లండన్‌కు చెందిన ఆర్కిటెక్ట్ నార్మన్ ఫోస్టర్ రూపొందించిన భవన ఆకృతులను పరిశీలించిన అనంతరం ఆకృతులు చూడ చక్కగా ఉన్నాయని.. అయితే కార్యాలయ విధులకు అనుకూలంగా విశాలమైన స్థలం ఉండాలని ఆయన సూచించారు. రాజధాని ప్రాంతంలో ఈ తరహా భవన నిర్మాణం కారణంగా ఆర్థిక, సామాజిక, పాలనావ్యవహారాలకు విస్తృత అవకాశాలు ఏర్పడతాయని స్పీకర్ వ్యాఖ్యానించారు. అంతకు ముందు శాసనసభ్యులు, మంత్రులు భవన నమూనాలను పరిశీలించి బాగున్నాయంటూ కితాబిచ్చారు.



తాగొచ్చిన విమాన పైలట్లు....
ఇద్దరిపై జెట్ ఎయిర్ వేస్ వేటు

తాగి టూ వీలర్ నడిపే వారి గురించి, కారు నడిపేవారి గురించి విన్నాం... కానీ, విమాన పైలట్లు కూడా ఇందుకు అతీతం కాదని రుజువైంది. వందల సంఖ్యలో ప్రయాణికుల ప్రాణాలు గాల్లో ప్రశ్నార్థకం చేసేలా వ్యవహరిస్తూ జెట్‌ఎయిర్ వేస్ సంస్థకు చెందిన ఇద్దరు పైలట్లు తాగి డ్యూటీకి వచ్చారు. ఇది బయటపడడంతో వారిద్దరిపై సంస్థ వేటు వేసింది. బోయింగ్ 737 విమాన పైలట్, కో పైలట్ ను రాజీనామా చేయాలని ఆదేశించింది. డైరక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నిబంధనలకు అనుగుణంగా ఆ ఇద్దరి లైసెన్స్ లను మూడు నెలల పాటు సస్పెండ్ చేసింది. విమానం నడిపే ముందు పైలట్లకు విధిగా శ్వాస విశ్లేషణ పరీక్ష నిర్వహిస్తారు. ఆ సందర్భంగా వారు మద్యం సేవించి వచ్చినట్లు వెలుగు చూసింది. దీనిపై జెట్ ఎయిర్ వేస్ సీనియర్ అధికారి స్పందిస్తూ... అతిథుల భద్రతే తమకు అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
ఆదివారం 25-3-2018



శ్రద్ధగా ఎదురుచూస్తున్న ప్రభాస్

'బాహుబలి' తర్వాత అమాంతం పెరిగిన ఇమేజ్ కారణంగా ప్రభాస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని 'సాహో' సినిమాను మొదలుపెట్టాడు. అయితే షూటింగ్ మొదలుపెట్టినప్పటి నుంచి అనేక కష్టాలు సాహో టీంను వెంటాడుతున్నాయి. ఇప్పుడు హీరోయిన్ శ్రద్ధా కపూర్ కూడా సాహో షూటింగ్ ఆలస్యం అవ్వ దానికి ఓ కారణమవుతోందట. దాదాపు 150 కోట్ల భారీ బడ్జెట్ రూపొందుతున్న 'సాహో' చిత్రంలో భారీ యాక్షన్ సీన్లకి కొదవే లేదట. క్లైమాక్స్లో వచ్చే భారీ యాక్షన్ సన్నివేశాలకే 30 కోట్ల రూపాయల దాకా ఖర్చు పెడుతున్నారని టాక్. ఈ సన్నివేశాలను అబుదాబిలో రిచ్గా తెరకెక్కించాలని అనుకున్నారు. అయితే సాహో టీంకు షూటింగ్ పర్మిషన్ ఇచ్చేందుకు అబుదాబి ప్రభుత్వం నిరాకరించింది. అయితే కాంప్రమైజ్ కాకుండా పర్మిషన్ల కోసం ఎదురుచూసి ఎలా గోలా పర్మిషన్లు సాధించింది చిత్ర బృందం.



డాక్టర్ ఆశా జె గుమ్మాడికి నేషనల్ జియోగ్రాఫిక్ ఛేజింగ్ జీనియస్ అవార్డు

యూఎస్ఏలో ఘన సత్కారం

(ప్రత్యేక ప్రతినిధి)

భారతీయ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఆశా జె గుమ్మాడి యునైటెడ్ స్టేట్స్ నేషనల్ జియోగ్రాఫిక్ ఛేజింగ్ జీనియస్ సవాల్లో విజేతగా నిలిచారు. అమెరికాలో జరిగిన నేషనల్ జియోగ్రాఫిక్ ఛేజింగ్ పోటీలో సైన్స్ అండ్ టెక్నాలజీతో సహా పలు రంగాల్లో పాల్గొనేవారి నుండి 1050 ఎంట్రీలు రాగా, ఫస్ట్ రౌండ్లో 10 కొత్త ఆవిష్కరణలు మాత్రమే పరిగణలోనికి తీసుకున్నారు. వీటిలో నిర్వాహకులు ఉత్తమ ఆలోచన కోసం ఓటు చేయడానికి ప్రజలను కోరారు. ఈమేరకు ఆలోచనలు ఆవిష్క రణ, సృజనాత్మకత, సాధ్యత, ప్రేరణ ఆధారంగా విజేతను ఎంపిక చేశారు. ఈ నెల 13వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఏడు రోజులు పాటు తీవ్రంగా జరిగిన పోటీలో అత్యధికంగా ఓటు వేసిన తరువాత విజేతను ఎంపిక చేశారు. యుఎస్ఎ, మెక్సికో వంటి పలు దేశాల నుంచి ఓట్లు లభించాయి. అలాగే భారతదేశం నుండి మెజారిటీతో ఇటువంటి పరిష్కారం అవసరం ఉందని నిరూపించారు ఆశా గుమ్మడి. తన ఫిజియోథెరపిస్ట్ కమ్యూనిటీ, ఆమె స్నేహితులు, కుటుంబ సభ్యులు సైతం ఓటింగ్లో పాల్గొన్నారు. దీంతో ఆమె నేషనల్ జియోగ్రాఫిక్ ఛాలెంజ్లో విజేతగా నిలిచారు. ప్రపంచ దేశాల్లో భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందే లా డాక్టర్ ఆశా జె గుమ్మడి నిలిచారు. గుంటూరు జిల్లాకు చెందిన డాక్టర్ ఆశా తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఫిజియోథెరపీలో పట్టభద్రులై అమెరికా వెళ్లి ఆమెమాసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ ఇనిస్టిట్యూట్ హెల్త్ ప్రొఫెషన్స్, బోస్టన్, ఎంఏలో శారీరక చికిత్సల మాస్టర్ ఆఫ్ సైన్స్ డిగ్రీని 2008లో పొందారు. గత ఏడేళ్లుగా గ్రేటర్ ఫిలడెల్ఫియాలో బ్రైన్ మావర్ పునరావాస హాస్పిటల్లో న్యూరోలోజికల్ ఫిజియోథెరఫీ డాక్టర్గా వైద్య సేవలు అందిస్తున్నారు. జాతీయ భూగోళ నెట్వర్క్ చేజింగ్ మేధావి సవాలు ప్రపంచాన్ని మార్చగల నూతన ఆలోచనలు కోసం ఆమె కృషి చేశారు. తన ఆలోచనతో "థెరక్స్ పోర్టల్' అనే వెబ్ అప్లికేషన్ ద్వారా డిజిటల్ కనక్టవిటీతో ఫిజియోథెరపీస్టుకు, రోగులకు వారికి స్థానిక భాషలను, గృహ వ్యాయామ కార్యక్రమాలను అందుబాటు అయ్యే విధంగా ఈ ఆవిష్కరించడం జరిగింది. తద్వారా గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం కోసం టెలి-రీహాబిలిటేషన్ సేవలను అందించేందుకు సూచనలు ఆమె ఆవిష్కరించిన థెరక్స్ పోర్టల్ ఉపయోగపడింది. సుదూర ప్రాంతాలలో నివసిస్తున్న రోగులు, సాధారణంగా ఫిజియోథెరపీ, పునరావాస సేవలకు ప్రాప్తి చేయడానికి చాలా కష్టాలను ఎదుర్కొంటున్నారని, ఇంటర్నెట్ ద్వారా థెరక్స్ పోర్టల్ ఉపయోగించుకుని రోగులు వారి వ్యక్తిగత వ్యాయామ కార్యక్రమాలను స్మార్ట్ ఫోన్, టాబ్లెట్ లేదా వ్యక్తిగత కంప్యూటర్ వంటి వాటిలో సులభంగా యాక్సెస్ చేయవచ్చు లేదా ఇంటర్నెట్ ద్వారా వాటిని పొందే విధంగా కార్యక్రమాన్ని రూపొందివచ్చు. ఈ ప్రక్రియ రోగికి దగ్గరి పట్టణం లేదా నగరం రోజువారీ ఒక ఫిజియోథెరపిస్ట్ సందర్శించడానికి వీలు కలుగుతుందని, రోగులు ఏడు రోజులకొకసారి వారి ఫిజియోథెరపిస్టును సందర్శించడం, సంరక్షకుని సహాయం లేకుండానే వారి ఇంటి వద్దే చికిత్స పొందేలా, వ్యాయామ కార్యక్రమం నిర్వహించుకునేలా ఇది దోహదపడుతుందని సూచనలు చేశారు. దీంతో ఇది యావత్ ప్రపంచాన్ని ఆకర్షించింది. ఈ పోటీల్లో ఆమెను విజేతగా నిలబెట్టింది. డాక్టర్ ఆశాకు ఈ అవార్డు లభించడం పట్ల యావత్ భారతీయ వైద్యులుతో పాటు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, విజయవాడకు చెందిన జయప్రకాష్ ప్రత్యేకంగా అభినందించారు. ఆమె కృషికి ప్రపంచ దేశాలు సైతం పొకడ్తలతో ముంచెత్తుతున్నాయి. అభివృద్ధి చెందిన భారత వైద్యవిజ్ఞానం ప్రపంచ దేశాలకు చాటిచెప్పినట్టు అయింది.



ప్రత్యేక పూజలో పాల్గొన్న మల్లీకార్జునరావు, మోహనరావు, చౌదరి

ఘనంగా షిర్డీసాయి పుష్కర వార్షిక మహోత్సవాలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఉగాది సంబరాలు పురస్కరించుకుని నగరంలో లక్ష్మీదేవిపేట షిర్డీసాయిబాబా ధ్యానమందిరంలో ద్వాదశ వార్షిక మహోత్సవాలు నిర్వహించారు. ఈనెల 18వ తేదీ నుంచి 24 తేదీ వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఎప్పటివలే సాయినాథునికి రోజుకు నాలుగు పర్యాయాలు హారతి నైవేధ్యం కార్యక్రమాలు నిర్వహించారు. మేడేపల్లి మల్లిఖార్జునరావు దంపతుల ఆర్ధిక సహకారంతో ఈ వేడుకలు నిర్వహించినట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 1918సం నుంచి 2018 వరకూ శతాబ్ధి ఉత్సవాలు కూడా ఈ ద్వాదశి వేడుకలతో నిర్వహిస్తున్నారు. శనివారం వేడుకుల చివరిరోజు కావడంతో విశేష పూజా కార్యక్రమంతో పాటు మరింత శోభాయమానంగా సాయినాదుని అలంకరించారు. తెల్లవారు కాగడహారతితో ప్రారంభమైన పూజాకార్యక్రమాలు మహాసుదర్శనహోమం, సమాదిపూజ, మహా అన్నసమారాధన, భక్తిభజనలతో పాటు రాత్రి 9.30ని.లకు శేజ్‌హారతితో ముగించనున్నట్లు తెలిపారు. మనోరమ సినిమాహాలు ప్రాంగణంలో ఈ సాయిధ్యాన మందిరానికి అధిక ప్రాధాన్యత వుండటంతో భక్తులు పోటెత్తుతున్నారు. ఈకార్యక్రమంలో వింఢీస్‌చౌదరి దంపతులు, మోహనరావు దంపతులు, ఆలయట్రస్టీ ఉమ్మడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




వెంకీ-చైతులకు జోడి కుదిరిందా

దగ్గుబాటి వెంకటేష్ అక్కినేని నాగ చైతన్య మొదటి సారి కలిసి నటిస్తున్న ఫుల్ లెంగ్త్ మూవీకి బాబీ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. మేలో సెట్స్ పైకి వెళ్లనున్న ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ వర్క్ చాలా స్పీడ్ గా జరుగుతున్నాయి. హీరొయిన్ సెలక్షన్ విషయంలో బాబీ ఒక కొలిక్కి వచ్చినట్టు సమాచారం. వెంకటేష్ సరసన నయనతారను - చైతు పక్కన అతని రియల్ లైఫ్ పార్టనర్ సమంతాను తీసుకునేలా ప్లాన్ చేసినట్టు సమాచారం. ఒక వేళ ఇదే కనక నిజమైతే హిట్ పెయిర్ రిపీట్ చేసిన సెంటిమెంట్ కూడా ఇక్కడ యాడ్ అవుతుంది. వెంకటేష్-నయనతారది లక్కీ పెయిర్. ఇద్దరు కలిసి గతంలో నటించిన తులసి - లక్ష్మి రెండు సూపర్ హిట్స్ గా నిలిచాయి. ఇక చైతు పక్కన సమంతా గురించి చెప్పేదేముంది. ఒక్క ఆటోనగర్ సూర్య తప్ప ఈ కాంబో ప్రతి సారి సూపర్ హిట్ కొట్టింది. అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ మూవీలో మిగిలిన తారాగణం సాంకేతిక వర్గం తదితర వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. వెంకటేష్ యూత్ హీరోలతో నటించేందుకు ఉత్సాహపడుతున్నాడు. తేజ మూవీలో నారా రోహిత్ తో టై అప్ కాగా ఇప్పుడు చైతుతో సై అన్నాడు. గతంలో ప్రేమమ్ మూవీలో ఒకే ఫ్రేంలో కనిపించి నప్పటికీ అందులో వెంకీది చిన్న క్యామియో కాబట్టి అది కౌంట్ లోకి తీసుకోలేం. అందుకే ఈ మూవీ చాలా స్పెషల్ గా ఉండబోతోంది. గతంలో పవన్ కళ్యాణ్ - మహేష్ బాబు - రామ్ ఇలా కథ నచ్చితే ఎవరితో చేయడానికైనా వెనుకాడని వెంకీ తన మేనల్లుడితో నటించడం మాత్రం ఫాన్స్ కు భలే కిక్ ఇస్తోంది. చైతు ఈపాటికే శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందే సినిమాలో సమంతాతో జట్టు కట్టడానికి ఆల్రెడీ ఒప్పేసుకున్నాడు. ఇప్పుడు ఇది కూడా ఓకే అయ్యిందంటే రెండు సినిమాలలో జంటగా నటించే అరుదైన అవకాశం కలుగుతుంది. దీని గురించి ఇంకా ప్రకటన రావాల్సి ఉంది. వెంకటేష్ వరుణ్ తేజ్ తో అనిల్ రావిపూడి చేయాలనుకున్న సినిమా గురించిన అప్ డేట్ కూడా వెలువడాల్సి ఉంది.



అందుకే ఒకే చేశా

ఎప్పటి నుంచో సినిమా ఇండస్ట్రీలలో కాంబినేషన్ అనేది చాలా యూజ్ అవుతోంది. ఒక్కసారి కలిసి హిట్టు కొట్టేస్తే వెంటనే వరుసగా ఓ నాలుగైదు ప్రాజెక్టులు ఆ కాంబోలో సెట్ చేయడానికి నిర్మాతలు ప్లాన్ చేస్తారు. కానీ.అప్పుడప్పుడు కొంత మంది హీరోలు ఫ్లాప్ ఇచ్చిన కథనాయికలని కూడా నెక్స్ట్ సినిమాకు ఒకే చేస్తున్నారు. అదే తరహాలో మేఘా ఆకాష్ కు అవకాశం ఇచ్చాడు నితిన్. నితిన్ హీరోగానే కాకుండా ఓ విధంగా చిత్ర నిర్మాత కూడా అని అందరికి తెలిసిందే.చల్ మోహన రంగ సినిమాలో నితిన్ మేఘా ఆకాష్ ని తీసుకోవడానికి కారణం సినిమా చూస్తే అర్ధమవుతుందని ఆ పాత్రలో ఆమె తప్ప ఎవరు సెట్ అవ్వరని చిత్ర యూనిట్ చెబుతోంది. ఇకపోతే నితిన్ ఆలోచన కరెక్ట్ అని కూడా అందరు మెచ్చుకున్నారు. ఇక నితిన్ సినిమా హీరోగా నిర్మాతగా కొనసాగుతున్నాడు కాబట్టి ఆయన ప్రవర్తన షూటింగ్ సమయంలో ఎలా ఉంటుందనే డౌట్ అందరికి రావచ్చు. అయితే ఆ విషయంపై హీరోయిన్ మేఘా ఆకాష్ ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒక వివరణ ఇచ్చింది. ఆయన ఒక నిర్మాత హీరో అనే ఫీలింగ్ ని ఎక్కడా చూపించరు. సినిమా షూటింగ్ లో అందరితో చాలా ఫ్రెండ్లీగా ఉంటారు. ఆయనతో లై సినిమా చేసినప్పుడు ఆయన ప్రవర్తన గురించి తెలుసుకున్నందువల్లే చల్ మోహన రంగ కాన్సెప్ట్ వినగానే ఒకే చేసినట్లు మేఘా ఆకాష్ తెలిపింది. ఇక సినిమాపై ప్రస్తుతం అంచనాలు బాగానే ఉన్నాయి. ఇప్పటికే సినిమాలో పాటలు కొన్ని ఆకట్టుకుంటున్నాయి. మరి సినిమా ఎంతవరకు విజయాన్ని అందుకుంటుందో చూడాలి.



చిరు చెబితే అయిపోయినట్లే

మెగాస్టార్ గా చిరంజీవికి తిరుగులేదనే విషయం ప్రూవ్ అయిపోయింది. అయితే.. రాజకీయపరంగా మాత్రం చిరు సైలెంట్ అయిపోయారు. ప్రస్తుతం రాజ్యసభ మెంబర్ అయినా ఆయన పదవీకాలం ముగిసిపోతోంది. కానీ ఏపీ ప్రభుత్వంలో ఆయనకు మంచి లింకులే ఉన్నాయని.. తన పట్టు కంటిన్యూ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది.రీసెంట్ ఓ సినిమా వేడుకను వైజాగ్ లో నిర్వహించారు. నిజానికి ఈ కార్యక్రమానికి మొదట పర్మిషన్ నిరాకరించిందట ఏపీ గవర్నమెంట్. ఎంతగానో ప్రయత్నించినా వర్కవుట్ కాలేదట. చివరకు అసలు వైజాగ్‌లో కాకుండా హైద్రాబాద్ లోనే ముగించేద్దామా అని కూడా అనుకున్నారట. అలాంటి సమయంలో రంగంలోకి దిగిన చిరంజీవి.. ఇలా పావులు కదపడం.. తనకు సన్నిహితుడైన వ్యక్తితో మాట్లాడడం.. అలా పనులు జరిగిపోవడం.. చకచకా పర్మిషన్స్ వచ్చేయడం జరిగాయట.

శ్రీమతి కోసం జానకిని తెచ్చిన వైట్ల

శ్రీనువైట్ల శ్రీమతి రూపావైట్ల పాల వ్యాపారంలోకి అడుగుపెట్టింది. 'వేదిక్' పేరుతో ఓ సరికొత్త బ్రాండ్ తో మార్కెట్ లోకి ఎంటరయ్యింది రూపా. హీరోయిన్ కాజల్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యి - వేదిక్ బ్రాండ్లను ఆవిష్కరించింది. 'గిర్ కౌ మిల్క్' పేరుతో మొట్ట మొదటి ప్రొడక్ట్ను బంతిపూల జానకికి బహుమతిగా అందించింది రూపా వైట్ల. ఎటు వంటి రసాయనాలు వాడకుండా ప్రాచీన పద్ధతిలో మన సంస్కృతి - సంప్రదాయాలను ప్రతిబింబిం చేలా పాల ఉత్పత్తులను తయారు చేయడమే వేదిక బ్రాండ్ లక్ష్యమని రూపా వైట్ల చెప్పింది. బ్రాండ్ ఓపెనింగ్‌కి వచ్చిన కాజల్ అగర్వాల్ కు కృతజ్ఞతలు తెలియజేసింది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**